RNI NO :Title-Code :-TELTEL02102



అయోధ్యలో ప్రముఖుల సందడి

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దినపత్రిక

అనుక్షణం ప్రజలపక్షం...

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పనిచేయుటకు
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా, మండల, కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను.
ఎడిటర్ : బిర్రు కరుణాకర్
Cell: 9701249103

ప్రచురణ : హైదరాబాద్, బుధవారం 24-1 -2024 | సంపుటి :01 | ఎడిటర్ : బిర్రు కరుణాకర్ | సంచిక : 124 | పేజీలు : 4 | వెల : 5-00

## అక్కచెల్లెమ్మలే నా స్టార్ క్యాంపెయినర్లు



- ఉరవకొండ సభలో సీఎం వైఎస్ జగన్
- జెండాలు జత కట్టడమే టీడీపీ అజెండా
- జనం గుండెల్లో గుడి కట్టడమే మీ జగన్ అజెండా
- పక్క రాష్ట్రంలో శాశ్వతంగా ఉంటున్న చంద్రబాబు స్టార్ క్యాంపెయినర్లు

వివరాలు 2లో

## కేటీఆర్ సార్ మీ సాయం మరువం..

- కృతిక చాలా సేఫ్‌గా ఉందని వెల్లడి
- కృతిక ఆరోగ్యం మెరుగైనందుకు సంతోషం : కేటీఆర్
- వీధికుక్కల దాడిలో గాయపడ్డ చిన్నారికి కేటీఆర్ వైద్యసాయం

మిగతా 2లో



## అయోధ్య ప్రసాదం.. వీఐపీ దర్శనం!

- అయోధ్య రామమందిరం పేరిట సైబర్ నేరగాళ్ల కొత్త మోసం
- డబ్బు పంపాలంటూ వాట్సాప్‌లోఫేక్ లింకులు పంపుతున్న వైనం
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సైబర్ సెక్యూరిటీ బ్యూరో హెచ్చరిక

వివరాలు 2లో



# ప్రత్యేక హోదాను మరచిన జగనన్న

## ఇందుకు చంద్రబాబు కూడా బాధ్యుడే
## విమర్శలకు షర్మిల పదను



**విజయనగరం,జనవరి 23జర్నలిస్ట్ వార్త**
ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితులు ఎలా ఉన్నాయో తనకంటే రాష్ట్ర ప్రజలకే బాగా తెలుసునని ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల అన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇచ్చి ఉంటే పరిస్థితి మరోలా ఉండేదన్నారు. ప్రత్యేక హోదా సాధించడంలో తెలుగుదేశం, వైకాపా పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. విజయనగరంలో నిర్వహించిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో

- మిగతా 2లో పేజిలో

# హైదరాబాద్‌లో కాస్మొటిక్ మాన్యుఫాక్చరింగ్ హబ్

- ముందుకొచ్చిన దక్షిణ కొరియా సంస్థ డూసన్: మంత్రి కోమటిరెడ్డి
- రూ. 5 వేల కోట్ల పెట్టుబడులు పెట్టనుందని వెల్లడి
- సచివాలయంలో మంత్రితో డూసన్ ప్రతినిధుల భేటీ
- ప్రతిపాదనలపై విజువల్ ప్రజెంటేషన్.. డీపీఆర్ అందజేత



**హైదరాబాద్: జర్నలిస్ట్ వార్త**
దక్షిణ కొరియాకు చెందిన ప్రఖ్యాత కాస్మొటిక్ తయారీ సంస్థ డూసన్ హైద రాబాద్‌లో కాస్మొటిక్ మాన్యుఫాక్చరింగ్ హబ్‌ను ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చినట్లు రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. దేశంలోనే తొలి కాస్మొటిక్ మాన్యుఫాక్చరింగ్ హబ్‌ను దాదాపు రూ. 5 వేల కోట్ల పెట్టుబడులతో ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చిన ఆ సంస్థకు అవసరమైన సౌకర్యాలను

- మిగతా 2లో పేజిలో




## నేతాజీ మృతి మిస్టరీ తేల్చరేం

- ఏళ్లు గడుస్తున్నా మయ్యాడో తెలియదు
- దర్యాప్తు చేస్తామన్న బిజెపి నోరు మెదపడం లేదు
- నేతాజీ జయంతి సభలో సిఎంమమతా బెనర్జీ విమర్శలు


# సిఎం రేవంత్‌తో ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్యేల భేటీ

## సిఎంను నివాసంలో కలుసుకున్న నలుగురు ఎమ్మెల్యేలు



**హైదరాబాద్,జనవరి 23జర్నలిస్ట్ వార్త**
సీఎం రేవంత్ రెడ్డిని ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన నలుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మంగళవారం ఆయన నివాసంలో కలిశారు. సీఎం దావోస్ పర్యటన ఇటీవలే ముగించుకుని రావడంతో ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలుస్తోంది. నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, పటాన్ చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు సీఎంను కలిసిన వారిలో ఉన్నారు. వీరు తమ తమ నియోజకవర్గాల్లో సమస్యలను, పలు అంశాలను సీఎం దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సీఎంను కలవడంతో రాజకీయ వర్గాల్లో సర్వత్రా ఆసక్తి నెలకొంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు భేటీ కావటం చర్చనీయాంశం అయ్యింది. రాబోయే లోక్ సభ ఎన్నికలపై బీఆర్ఎస్ పార్టీలో సమీక్షలు జరుగుతున్న సమయంలోనే.. నలుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు.. సీఎం రేవంత్ రెడ్డితో భేటీ కావటం ఆసక్తిగా మారింది. నియోజకవర్గంలోని సమస్యలు, అభివృద్ధిపై చర్చించేందుకు.. మర్యాదపూర్వక భేటీ అని చెబుతున్నా రాజకీయంగా మాత్రం సంచలనంగా మారింది. పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ ను వంద మీటర్ల లోతులో పాతిపెడతామని దావోస్ పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన కామెంట్స్ రాజకీయాల్లో

- మిగతా 2లో పేజిలో




# రాహుల్ యాత్ర అసోంలో అడ్డగింత



- అడుగుడుగనా బారికేడ్లు ఏర్పాటు
- గౌహతి సిటీలోకి రాకుండా నిషేధాజ్ఞలు
- రాహుల్ నక్సల్స్ పంథా అనుసరిస్తున్నారు
- మండిపడ్డ సిఎం హిమంత బిశ్వశర్మ
- రాహుల్‌పై కేసు పెట్టాలని పోలీసులకు ఆదేశం
- తన యాత్రతో బిజెపిలో భయం పట్టుకుందన్న రాహుల్





***గౌహతి,జనవరి 23జర్నలిస్ట్ వార్త***
కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో జరుగుతున్న భారత్ జోడో న్యాయ్ యాత్రను అస్సాం పోలీసులు అడ్డుకున్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు గువాహటి నగరంలోకి ప్రవేశించకుండా సరిహద్దుల వద్ద బారికేడ్లను ఏర్పాటు చేశారు. అయినప్పటికీ దూసుకు రావడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. సోమవారం మధ్యాహ్నం

మిగతా 2లో

బుధవారం
24 జనవరి 2024
జర్నలిస్ట్ వార్త
తెలుగు దినపత్రిక
అనుక్షణం ప్రజలపక్షం...
RNI NO :Title-Code :-TELTEL02102

# అయోధ్య ప్రసాదం.. వీఐపీ దర్శనం!

, హైదరాబాద్: అయోధ్య రామమందిరం పేరును సైబర్ నేరగాళ్లు కొత్త మోసాలకు ఉపయోగించుకుంటున్నట్లు తెలంగాణ స్టేట్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీఎస్‌సీఎస్‌బీ) హెచ్చరించింది. అయోధ్య ప్రసాదం పంపిణీ పేరిట, విరాళాల సేకరణ పేరిట, వీఐపీ దర్శనం టికెట్ల విక్రయం పేరిట సైబర్ నేరగాళ్లు వాట్సాప్‌లలో సందేశాలు పంపుతున్నట్లు పేర్కొంది. అయోధ్య రామమందిరం పేరుతో సైబర్ నేరస్తులు పంపే క్యూఆర్ కోడ్‌లు, ఆండ్రాయిడ్ అప్లికేషన్ ప్యాకేజ్ (ఏపీకే) ఫైల్స్‌ను నమ్మి మోసపోవద్దని టీఎస్‌సీఎస్‌బీ డైరెక్టర్ షికా గోయల్ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

రామమందిరం పేరిట సైబర్ నేరగాళ్లు నకిలీ వెబ్‌సైట్‌లు సృష్టించినట్లు తమ దృష్టికి వచ్చి నట్లు చెప్పారు. డబ్బు పంపాలంటూ వాట్సాప్ సందేశాల్లో నకిలీ లింక్‌లు పంపుతున్నారని, ఆ లింక్‌లు క్లిక్ చేసిన వారి నుంచి బ్యాంకుల వివరాలు, ఫోన్‌నంబర్లను సేకరిస్తున్నారని తెలిపారు. అలాగే వివిధ మొబైల్ యాప్‌లను డౌన్‌లోడ్ చేసి ఓటీపీలు చెప్పాలని కోరుతున్నారని, అలా చేస్తే ఫోన్ల పనితీరు సైబర్ నేరగాళ్ల ఆధీనంలోకి వెళ్తుందని హెచ్చరించారు.

ఈ డిజిటల్ ముప్పును ఎదుర్కోవడానికి వాట్సాప్ లేదా ఇతర సోషల్ మీడియా ప్లాట్‌ఫాంలలో వచ్చే అనుమానాస్పద లింక్‌లపై క్లిక్ చేయవద్దని షికా గోయల్ సూచించారు. ఈ తరహా మెసేజ్‌లు వస్తే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా ఫిర్యాదు చేయాలని కోరారు. అదేవిధంగా %షుషు. ఎుఎవతీఎతీఅఎవ. ప్తశీజ. అఅ% ద్వారా లేదా వాట్సాప్‌లో సైబర్ ఫ్రాడ్ రిజిస్ట్రీ నంబర్ 87126 72222కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

పాత నాణేలిస్తే లక్షలిస్తామని బురిడీ

పాత నాణేలు తమకు ఇస్తే బదులుగా రూ. లక్షలు చెల్లిస్తామంటూ సైబర్ నేరగాళ్లు మోసగిస్తున్నారని... ఇందిరా గాంధీ, భారతదేశ మ్యాప్ చిత్రాలున్న పాత రూ. 2 లేదా రూ. 5 నాణేలు పంపిస్తే రూ.

లక్షల్లో ఆదాయం వస్తుందని మోసపూరిత ప్రకటనలు ఇస్తున్నట్లు తెలంగాణ స్టేట్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ షికా గోయల్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు.

సైబర్ నేరగాళ్ల మాయలో చిక్కే అమాయకులకు డబ్బు చెల్లిస్తామని... అందుకోసం ముందుగా టీడీఎస్, సర్వీస్ చార్జీలు చెల్లించాలంటూ కేటుగాళ్లు డబ్బు దండుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఇలాంటి మోసాలపట్ల కూడా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

# రాహుల్ యాత్ర అసోంలో అడ్డగింత

(మొదటి పేజీ తరువాయి)

తర్వాత రాహుల్ యాత్ర అస్సాం నుంచి నాగాలాండ్‌లోకి ప్రవేశించిన విషయం తెలిసిందే. తిరిగి మంగళవారం ఉదయం ఇరు రాష్ట్రాల సరిహద్దుకు చేరుకున్న రాహుల్.. స్థానిక యువతతో సంభాషించారు. అక్కడి నుంచి గువాహటి నగరానికి బయల్దేరారు. అయితే, కాంగ్రెస్ పార్టీ తమ యాత్ర మార్గాన్ని మార్చుకోవాలని అంతకుముందు అస్సాం ప్రభుత్వం ఆదేశించింది. ట్రాఫిక్ కారణాల దృష్ట్యా గువాహటిలో యాత్రకు అనుమతించడం లేదని రాష్ట్ర ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ ఉదయం వెల్లడించారు. నగర బైపాస్ మీదుగా వెళ్లాలని సూచించారు. కానీ, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున గువాహటి చేరుకున్నారు. దీంతో వారిని అడ్డుకునేందుకు పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. బారికేడ్లను దాటుకుని కార్యకర్తలు దూసుకొస్తుండగా పోలీసులు వారిని నిలువరించే ప్రయత్నం చేశారు. ఆ సమయంలో రాహుల్ గాంధీ అక్కడే ఉన్నారు. ఈ ఉద్రిక్తతలపై రాహుల్ మాట్లాడుతూ..ఇదే మార్గంలో బజ్‌రంగ్ దళ్ యాత్ర చేపట్టింది. భాజపా చీఫ్ నడ్డాజీ ర్యాలీ నిర్వహించారు. అప్పుడు ఎలాంటి ఇబ్బందులు రాలేదు. ఇప్పుడు మాత్రం మాకు బారికేడ్లు పెట్టారు. మేం వాటిని మాత్రమే దాటాం. చట్టాన్ని అతిక్రమించలేదని అన్నారు. దీనిపై అస్సాం సీఎం హిమంత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్‌పై కేసు నమోదు చేయాలని పోలీసులను ఆదేశించారు. ఇది మా సంస్కృతి కాదు. మాది శాంతియుత రాష్ట్రం. ఇలాంటి నక్సలైట్ వ్యూహాలకు మేం వ్యతిరేకం. ఘర్షణలు జరిగేలా కార్యకర్తలను రెచ్చగొట్టినందుకు గానూ రాహుల్ గాంధీపై కేసు నమోదు చేయాలని పోలీసులను ఆదేశించా. కాంగ్రెస్ తమ సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేసిన వీడియోలనే సాక్ష్యాలుగా పరిగణించాలని చెప్పా అని సీఎం వెల్లడించారు.




సోమవారం కూడా రాహుల్ యాత్ర సందర్భంగా అస్సాంలో ఉద్రిక్తతలు చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ప్రముఖ వైష్ణవ సాధువు శ్రీమంత్ శంకర్‌దేవ జన్మస్థలి బతద్రవ సత్రను దర్శించుకోకుండా రాహుల్‌ను అడ్డుకున్నారు. దీనిపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక, మేఘాలయలో యూనివర్సిటీ విద్యార్థులతో రాహుల్ ఇష్టాగోష్ఠికి స్థానిక అధికారులు అనుమతులు ఇవ్వలేదు. అసోం సీఎం హిమంత బిశ్వ శర్మపై రాహుల్ గాంధీ మరోసారి ఫైర్ అయ్యారు. తానంటే హిమంత బిశ్వ శర్మకు ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు.అసోం సీఎం హిమంత బిశ్వ ర్మ దేశంలోనే అత్యంత అవినీతిపరులైన ముఖ్యమంత్రులలో ఒకరని కాంగ్రెస్ అధినేత రాహుల్‌గాంధీ అన్నారు. తన యాత్రకు బీజేపీ అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తోందన్నారు. తనను ఎంత ఇబ్బంది పెడితే అంత మంచి జరుగుతుందన్నారు. తనను కావాలనే కాలేజీలోకి వెళ్లకుండా అడ్డుకున్నారని అన్నారు. బీజేపీ తీరును యావత్ దేశం గమనిస్తోందన్నారు.

మంగళవారం రాజధాని గౌహతి సమీపంలోని ఖానాపరాలో భారత్ జోడో యాత్రను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో కాంగ్రెస్ శ్రేణులు, పోలీసులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో పోలీసులు కాంగ్రెస్ శ్రేణులపై లాఠీ చార్జ్ చేశారు. వర్సిటీ బయటే మాట్లాడిన రాహుల్ తాను విద్యార్థులను కలిస్తే రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చిన ఇబ్బందులేంటని ప్రశ్నించారు.

# ప్రత్యేక హోదాను మరచిన జగనన్న

(మొదటి పేజీ (తరువాయి)

షర్మిల మాట్లాడారు.ఏపీకి ప్రత్యేక హోదా కావాలని మాట్లాడిన చంద్రబాబు అధికారంలోకి రాగానే మర్చిపోయారు. హోదాప్రస్తావన తీసుకొస్తే జైల్లో పెట్టించారు. ఇక సీఎం జగన్ ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు 25 ఎంపీలు ఇస్తే రాష్ట్రానికి ప్రత్యేక హోదా తీసుకొస్తాం అని చెప్పారు. అధికారంలోకి వచ్చాక స్వలాభం చూసుకున్నారే కానీ.. ఈ ఐదేళ్లలో హోదాపై ఉద్యమం చేసింది లేదు. హోదా వచ్చి ఉంటే ఎన్నో పరిశ్రమలు వచ్చేవి. ఏటా జనవరి 1న జాబ్ క్యాలెండర్ అన్నారు.. నాలుగున్నరేళ్ల పాలనలో ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వలేదు. ఇప్పుడు నోటిఫికేషన్లు జారీ చేస్తే ఉద్యోగాలు ఎప్పుడు వస్తాయన్నారు. శ్రీకాకుళం నుంచి ఇచ్ఛాపురం వరకు బస్సులో ప్రయాణించా. మద్య నిషేధం అన్నారు.. ఇప్పుడేమో ఎక్కడ చూసినా మద్యం లభిస్తోందని పలువురు మహిళలు చెప్పింది విన్నాక బాధేసింది. మద్య నిషేధం చేయకపోతే ఓట్లు అడగను అన్నారు. మరి ఎక్కడికి పోయింది సీఎం జగన్ ఇచ్చిన హామీ? పోలవరం ప్రాజెక్టును వదిలేశారు. అభివృద్ధిని పక్కనపెట్టిన వైకాపా, తెదేపా.. భాజపా జపం చేస్తున్నాయి. ఈ రెండు పార్టీలు భాజపాకు బానిసలుగా మారాయి‘ అని విమర్శించారు .తాను జగన్ రెడ్డి అని పలికితే వైసీపీ వాళ్లకు నచ్చటం లేదని, అందుకే జగన్ అన్నా అని అనాల్సి వస్తోందని ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల వ్యాఖ్యానించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రత్యేక హోదా పేరును జగన్ మరచిపోయారని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వం ఎన్నికల ముందు నోటిఫికేషన్ ఇస్తే ఉద్యోగాలెప్పుడు ఇస్తుందని ప్రశ్నించారు. మద్యపాన నిషేదం పేరుతో తమను వైసీపీ నిలువునా ముంచేసిందని ప్రజలు ఆందోళన చేయడం కనిపించడంలేదా అని నిలదీశారు. మద్యపాన నిషేదం విధించిన తర్వాతే ఓట్లు అడుగుతానన్న జగనన్న ..ప్రజలకు ఏ మొహం పెట్టుకొని ఓట్లు అడుగుతారని నిలదీశారు. ఏపీలో బీజేపీకి ఒక్క ఎమ్మెల్యే, ఎంపీ కూడా లేరని.. ఆ పార్టీని అంటే వైసీపీ ఎందుకంతగా భయపడుతుందని ఎద్దేవా చేశారు. వైసీపీ నేతలు బీజేపీకి అమ్ముడుపోతున్నారని ఆరోపించారు. బీజేపీకి తెలిసింది అంతా మత విధ్వంసమేనని విమర్శించారు. బీజేపీని విమర్శిస్తే వైసీపీ ఎందుకింతలా వణికిపోతుందని షర్మిల అన్నారు.

## కేటీఆర్ సార్ మీ సాయం మరువం.

నెటిజన్ హరీశ్ కృతజ్ఞతలు

హైదరాబాద్, జనవరి 23 : ఇటీవల వీధికుక్కల దాడిలో తీవ్రంగా గాయపడిన చిన్నారి కృతిక ఆరోగ్యం మెరుగైంది.ఆమె తండ్రి సంతు, ఆ ఇంటి యజమాని హరీశ్ చిడుగు.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఎక్స్ (ట్విటర్) ద్వారా కృతజ్ఞతలు తెలిపారు. ‘హలో కేటీఆర్ సార్.. కృతికకు సాయం చేసేందుకు మీరు చూపిన అసాధారణ ప్రయత్నానికి హృదయపూర్వక కృతజ్ఞతలు. చిన్నారి కృతిక ఇప్పుడు సుక్షితంగా ఉన్నది.పెను ప్రమాదం నుంచి బయటపడింది’ అంటూ కేటీఆర్ ను ట్యాగ్ చేశారు. ఇందుకు కేటీఆర్ స్పందిస్తూ.. ‘బిడ్డ క్షేమంగా, ఆరోగ్యంగా ఉన్నందుకు సంతోషం’ అంటూ రీట్వీట్ చేశారు. ఈ నెల 17న హబ్సిగూడ పరిధిలోని రాంరెడ్డినగర్‌లో ఇంటివద్ద చిన్నారులతో ఆడుకుంటున్న కృతికపై వీధికుక్కలు దాడి చేశాయి. పాప ఎడమవైపు దవడ, చెవి, నోటి భాగాల్లో తీవ్రగాయాలయ్యాయి. సంతు దగ్గర వైద్యానికి డబ్బులు లేకపోవడంతో ఇంటి యజమాని హరీశ్ చిడుగు ఎక్స్ వేదికగా కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన కేటీఆర్.. తన టీమ్ అన్నీ చూసుకుంటుందని, బాధపడొద్దని ధైర్యం చెప్పారు.

# హైదరాబాద్‌లో కాస్మొటిక్ మాన్యుఫాక్చరింగ్ హబ్

(మొదటి పేజీ (తరువాయి)

కల్పించేందుకు చర్యలు తీసుకుంటా మన్నారు.మంగళవారం సచివాలయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో దూసన్ ప్రతినిధులు సమావేశమై తమ పెట్టుబడుల గురించి ప్రభుత్వా నికి సవివరమైన నివేదిక (డీపీఆర్)ను అందజేశారు. తాము కల్పించే ఉద్యోగాలు, పెట్టుబడుల ద్వారా స్థానికులకు కలిగే ప్రయోజనాల గురించి మంత్రికి విజువల్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.తమ సంస్థ చైనా, వియత్నాం, కంబోడియా తదితర దేశాల్లో 46 కోట్ల డాలర్ల పెట్టుబడులు పెట్టిందని, తమ ఉత్పత్తులు ప్రపంచవ్యాప్తంగా అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టేందుకు అవసర మైన అనుమతులు, కంపెనీ ఏర్పాటుకు భూకేటాయింపులు, రాయితీల గురించి మంత్రితో దూసన్ ప్రతినిధులు చర్చించారు.

**వేల మందికి ఉపాధి కల్పిస్తాం: దూసన్ ప్రతినిధి**

తమ సంస్థ హైదరాబాద్‌లో ఏర్పాటు చేసే కాస్మొటిక్ హబ్ ద్వారా ప్రత్యక్షంగా దాదాపు 3 వేల మందికి... పరోక్షంగా మరో 4 వేల మందికి ఉపాధి కల్పిస్తామని దూసన్ ప్రతినిధి మూన్ కీ జూ తెలిపారు. ఒరిజనల్ ఎక్విప్‌మెంట్ మాన్యుఫాక్చరర్స్ (ఓఈఎం), ఒరిజనల్ డిజైన్ మాన్యుఫాక్చరర్స్ (ఓడీఎం) పద్ధతిలో తమ సంస్థ కార్యకలాపాలు ఉంటాయన్నారు.సుగంధ ద్రవ్యాలు, ఔషధ మొక్కలను ఉత్పత్తి చేసే రైతుల నుంచే కొనుగోళ్లు చేస్తామని... తద్వారా స్థానిక రైతులు, ఉత్పత్తిదారులకు మరింత ఉపాధి పెరుగుతుందని మంత్రికి వివరించారు. ఇక్కడ ఉత్పత్తి చేసిన వివిధ ఉత్పత్తులను స్థానికంగా వ్యాపారం చేయడంతోపాటు ప్రపంచవ్యాప్తంగా ఎగుమతి చేస్తామని తెలియజేశారు.

# నేతాజా మృతి మిస్టరీ తేల్చరేం

కోల్‌కతా,జనవరి 23

నేతాజీ సుభాష్ చంద్రబోస్ అదృశ్యమై ఏళ్లు గడుస్తున్నా.. ఆయనకు ఏమైందనే విషయం కాని, ఆయన మరణించిన తేదీ కాని దేశ ప్రజలకు ఇప్పటికీ తెలియకపోవడం అవమానకరమని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పేర్కొన్నారు. నేతాజీ అదృశ్యంపై దర్యాప్తు చేస్తామని హామీ ఇచ్చిన భాజపా ప్రభుత్వం.. దాన్ని ఇంతవరకు నిలబెట్టుకోలేదని విమర్శించారు. ’ఎన్నో ఏళ్లు గడుస్తున్నా.. నేతాజీ చనిపోయిన తేదీ తెలియకపోవడం దేశ దురదృష్టం. ఆయనకు ఏమైందో మనకు తెలియదు. నిజంగా దేశానికి ఇది సిగ్గుచేటని మమతా బెనర్జీ పేర్కొన్నారు. నేతాజీ 127వ జయంతి సందర్భంగా కోల్‌కతాలోని ఆయన విగ్రహానికి నివాళు లర్పించిన ఆమె.. భాజపా ప్రభుత్వంపై విరుచుకు పడ్డారు. నేతాజీ అదృశ్యంపై దర్యాప్తు చేస్తామని అధికారంలోకి వచ్చే ముందు భాజపా హామీ ఇచ్చింది. 20 ఏళ్లుగా నేతాజీ జన్మదినం నాడు జాతీయ సెలవు ప్రకటించాలని ప్రయత్నాలు చేస్తున్నా అవి విఫలమయ్యాయి. నన్ను క్షమించండి’ అని మమతా బెనర్జీ పేర్కొన్నారు. రామమందిరంలో బాల రాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలకు ఒక పూట సెలవు ప్రకటించడాన్ని ప్రస్తావించిన దీదీ.. ఈ రోజుల్లో రాజకీయ ప్రచారానికీ సెలవు ప్రకటిస్తున్నారంటూ విమర్శలు గుప్పించారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు త్యాగం చేసిన వారికి మాత్రం ఏమీ చేయడం లేదని విమర్శించారు. భారత స్వాతంత్య్ర సమరంలో కీలక పాత్ర పోషించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ అదృశ్యమైన ఘటన ఏడు దశాబ్దాలుగా మిస్టరీగానే మిగిలిపోయింది. 1945, ఆగస్టు 18న తైపిలో విమాన ప్రమాదంలో బోస్ మరణించారనే వాదన ఉంది. నేతాజీకి చెందినవిగా చెబుతోన్న చితాభస్మం నింపిన పాత్రను 1945 సెప్టెంబరు నుంచి టోక్యోలోని రెంకోజి ఆలయంలో భద్రపర్చారు. నేతాజీ మరణంపై భారత ప్రభుత్వం ఇప్పటివరకు మూడు దర్యాప్తు కమిషన్లు వేసింది. కాంగ్రెస్ హయాంలో రెండు, భాజపా ప్రభుత్వంలో ఏర్పాటుచేసిన ఓ కమిటీ ఇచ్చిన నివేదికలు భిన్నంగా ఉన్నాయి. దీంతో అస్థికలను భారత్‌కు తెప్పించి, డీఎన్ఏ పరీక్ష నిర్వహించాలని బోస్ కుటుంబీకులు డిమాండ్ చేస్తున్నారు.



# అక్కచెల్లెమ్మలే నా స్టార్ క్యాంపెయినర్లు

, అనంతపురం (ఉరవకొండ) : ‘ప్రజలకు ఏ మంచీ చేయని వారికి, ప్రజలను మోసం చేసిన వారికి ఇంత మంది స్టార్ క్యాంపెయినర్లు ఉన్నారు. ప్రతి పేద ఇంటికి అభివృద్ధి ఫలాలు అందించిన మీ బిడ్డకు, మంచి చేసిన మీ బిడ్డకు ఎలాంటి స్టార్ క్యాంపెయినర్లు లేరు. అయితే మీ బిడ్డ వాళ్లెవరినీ నమ్ముకోలేదు. వీళ్లందరి కంటే ఎక్కువగా నాకు స్టార్ క్యాంపెయినర్లు ఉన్నారని గట్టిగా చెబుతున్నాను.

మీ బిడ్డ ప్రభుత్వంలో మంచి జరిగిన ఇళ్లలోని అక్కచెల్లెమ్మలే నా స్టార్ క్యాంపెయినర్లు’ అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. అనంతపురం జిల్లా ఉరవకొండలో మంగళవారం ఆయన వైఎస్సార్ ఆసరా పథకం కింద నాలుగవ విడత నిధుల విడుదల సభలో మాట్లాడారు. ‘జెండాలు జత కట్టడమే వారి అజెండా.. జనం గుండెల్లో గుడి కట్టడమే మీ జగన్ అజెండా’ అని తెలిపారు. వారందరికీ భిన్నంగా తనకున్నంత మంది స్టార్ క్యాంపెయినర్లు దేశ చరిత్రలోనే కాదు.. రాజకీయ చరిత్రలో ఎవరికి ఉండరన్నారు.

మీ ఇంట్లో మంచి జరిగి ఉంటే మాత్రం మీరే మీ బిడ్డకు స్టార్ క్యాంపెయినర్లుగా నిలవాలని కోరారు. జరుగబోయే కురుక్షేత్ర సంగ్రామంలో మీ బిడ్డకు మీరే సైనికుల్లా నిలవాలన్నారు. మనం వేసే ఓటు.. నొక్కే బటన్ ఎందుకు నొక్కుతున్నామో మనసులో పెట్టుకోవాలని చెప్పారు. మీరు వేసే ఓటు ఒక్క జగన్‌ను ముఖ్యమంత్రిని చేసుకోవడమే కాదు.. పేద కుటుంబాలు పేదరికం నుంచి బయట పడేందుకనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. జగన్ ముఖ్యమంత్రి పీఠంపై కూర్చుంటేనే అది జరుగుతుందని మనసులో పెట్టుకోవాలని చెప్పారు.వారికి మంచి చేసిన చరిత్రే లేదు

‘చంద్రబాబుకు, ఆయన ఎల్లో మీడియాకు, ఆయన గజదొంగల ముఠాకు మంచి చేసిన చరిత్ర లేదు. చెడు మాత్రమే చేసిన చరిత్ర వారిది. ఎప్పుడూ మోసాలే. చంద్రబాబుకు తోడు ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ–5, వీరందరికీ ఒక దత్తపుత్రుడు తోడు. ఇటువంటి వారికి రోజూ సమాధానం ఇచ్చుకోవాల్సి వస్తోంది. నిజంగా ఇది కలికాలమే’ అని సీఎం వైఎస్ జగన్ అన్నారు.ఏ మంచి చేయకపోయినా, ఏ పథకాలు అమలు చేయకపోయినా చంద్రబాబుకు స్టార్ క్యాంపెయినర్లు చాలా మంది ఉన్నారని, చంద్రబాబును భుజాన ఎత్తుకుని మోసే పెద్ద ముఠా ఉందని చెప్పారు. వాళ్లందరూ పక్క రాష్ట్రంలో ఉంటారన్నారు. ‘పక్క రాష్ట్రంలో పర్మినెంట్ రెసిడెంట్‌గా ఉన్న చంద్రబాబు దత్తపుత్రుడు, చంద్రబాబు వదిన, మరో స్టార్ క్యాంపెయినర్, పక్క పార్టీలోకి వెళ్లిన మరో స్టార్ క్యాంపెయినర్, ముగ్గురు మీడియా అధిపతులు పొరుగు రాష్ట్రంలో ఉంటారు. అక్కడ ఉన్న మీడియా అధిపతులు ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ5.. వీళ్లందరూ చంద్రబాబుకు స్టార్ క్యాంపెయినర్లే.

# సిఎం రేవంత్‌తో ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్యేల భేటీ

సంచలనం రేపిన సంగతి తెలిసిందే. బీఆర్ఎస్ కు చెందిన 39 మంది ఎమ్మెల్యేలు 39 ముక్కలవుతారని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి కూడా కామెంట్స్ చేశారు. 30 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ నేతలతో టచ్‌లో ఉన్నారని చెప్పారు. మరో వైపు త్వరలో పులి బయటకొస్తది..ఆట మొదలు పెడ్తదని బీఆర్ఎస్ నేతలు కౌంటర్ వేస్తున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సీఎం రేవంత్ రెడ్డితో భేటీ కావడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

## అవగాహన లేమితోనే రోడ్డు ప్రమాదాలు

**2022లో 7500 మంది మృత్యువాత**

**రోడ్డు భద్రత మాసం సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్‌లో డీజీపీ రవిగుప్తా**




హైదరాబాద్: వాహనదారుల్లో అవగాహన లేమితోనే ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరుగు తున్నాయని, అవగాహన పెంచే కార్యక్రమా లపై అధికారులు దృష్టి పెట్టాలని డీజీపీ రవిగుప్తా సూచించారు.రోడ్డు ప్రమాదంలో ఎక్కువగా యువత చనిపోతున్నందున ఎన్‌ఫోర్స్‌మెంట్, ఎడ్యుకేషన్, ఎమర్జెన్సీ, రోడ్ ఇంజనీరింగ్ వ్యూహాలతో రోడ్డు ప్రమాదాలను నియంత్రించాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. జనవరి 15వ తేదీ నుంచి ఫిబ్రవరి 14వ తేదీ వరకు రోడ్డు భద్రత మాసంగా కేంద్ర రోడ్డు రవా ణా, జాతీయ రహదారుల శాఖ ప్రకటించిన నేపథ్యంలో రోడ్డు భద్రత మాసం నిర్వహణపై రవిగుప్తా మంగళవారం డీజీపీ కార్యాలయం నుంచి అన్ని జిల్లాల ఎస్పీలు, కమిషనర్లతో వీడి యో కాన్ఫరెన్స్ ద్వారా పలు సూచనలు ఇచ్చారు.

ఈ కాన్ఫరెన్స్‌లో రవాణాశాఖ కమిషనర్ బుద్ధ ప్రకాష్, రోడ్డు భద్రత, రైల్వేల విభాగపు అడిష నల్ డీజీపీ మహేష్‌భగవత్, హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, డీఐజీ రంగనాథ్, రోడ్ సేఫ్టీ ఎస్పీ సందీప్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లా డుతూ 2022లో తెలంగాణలో 7,500 మంది రోడ్డు ప్రమాదాల్లో చనిపోగా, దేశవ్యాప్తంగా 1,68,000 మంది మృత్యువాత పడినట్టు గణాంకాలు చెబుతున్నాయన్నారు. హెల్మెట్ ధరించకపోవడం, సీటు బెల్ట్ పెట్టుకోకపోవడం, ఓవర్ స్పీడ్, డేంజరస్ డ్రైవింగ్, మొబైల్ ఫోన్ మాట్లా డుతూ డ్రైవింగ్ చేయడం తదితర కారణాలతో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నా యన్నారు. ఈ ఉల్లంఘనలపై పోలీస్ ఉన్నతాధి కారులు దృష్టి పెట్టాలని సూచించారు.

# రేపు హైదరాబాద్‌కు ఖర్గే



హైదరాబాద్: ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే గురువారం హైదరాబాద్‌కు రానున్నారు. పార్టీకి చెందిన పోలింగ్ బూత్ స్థాయి ఏజెంట్లతో ఎల్బీ స్టేడియం వేదికగా జరిగే సమావేశంలో ఆయన భేటీ కానున్నారు.ఈ సందర్భంగా పార్లమెంటు ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై ఆయన పోలింగ్ బూత్ ఏజెంట్లకు దిశానిర్దేశం చేయనున్నారు.కాగా, ఈ సమావేశం ఏర్పాట్లపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్‌తో సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారం సమీక్షించారు. తన నివాసంలో మహేశ్‌తో సమావేశమైన రేవంత్ కార్యక్రమ ఏర్పాట్లు జరుగుతున్న తీరును పరిశీలించి పలు సూచనలు చేశారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో క్రియాశీలకంగా పనిచేసి పార్టీ గెలుపు కోసం కృషి చేసిన పోలింగ్ బూత్ స్థాయి ఏజెంట్స్ అందరూ సమావేశానికి హాజరు కావాలని ఈ సందర్భంగా రేవంత్ పిలుపునిచ్చారు.

సీఎంను కలిసిన సలహాదారులు, ఎమ్మెల్సీలు

కాగా, కొత్తగా నియమితులైన సలహాదారులు, ఢిల్లీలో ప్రత్యేక ప్రతినిధి, ఇద్దరు ఎమ్మెల్సీలు మంగళవారం సీఎం రేవంత్‌ను కలిశారు. సీఎం సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్‌అలీ, హర్కర వేణుగోపాల్‌రావు, ఢిల్లీలో ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మల్లురవితో పాటు కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్సీలు మహేశ్‌కుమార్‌గౌడ్, బల్మూరి వెంకట్‌లు జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో రేవంత్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారిని సీఎం రేవంత్ అభినందించారు. అదే విధంగా దావోస్ పర్యటనలో భాగంగా రాష్ట్రానికి రూ.40 వేల కోట్ల రూపాయల పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకోవడం పట్ల సలహాదారులు, ఎమ్మెల్సీలు సీఎం రేవంత్‌కు అభినందనలు తెలిపారు.

# టెంపుల్, ఎకో టూరిజాలతో సర్క్యూట్లు

**– అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖలకు డిప్యూటీ సీఎం భట్టి సూచన**

**– నాగోబా, మేడారం జాతరలకు దేశ,విదేశీ పర్యాటకులను ఆహ్వానించాలి**

**– బడ్జెట్ ప్రతిపాదనలపై ఆయా శాఖలతో సమీక్ష**



హైదరాబాద్: రాష్ట్రంలో టెంపుల్ టూరిజంతో ఎకో టూరిజాన్ని కలిపి టూరిస్ట్ సర్క్యూట్లను ఏర్పాటు చేయాలని అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖలకు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సూచించారు. టెంపుల్ టూరిజం అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవడంతోపాటు దేవాలయ ఖాళీ భూముల్లో ఆలయ సందర్శకుల సౌకర్యార్థం కాటేజీలు నిర్మించేలా చర్యలు చేపట్టాలన్నారు. మంగళవారం సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన దేవాదాయ, పర్యావరణ, అటవీ శాఖల బడ్జెట్ అంచనాలపై సమీక్ష జరిగింది.

**గిరిజనుల లబ్ధికి ఔషధ మొక్కల తోటల పెంపకం చేపట్టండి..**

ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ ఎన్నో ప్రముఖ ఆలయాలు, ప్రార్థనాలయాలున్న తెలంగాణలో టెంపుల్ టూరిజం అభివృద్ధికి విస్తృత అవకాశాలు ఉన్నాయన్నారు. నాగోబా, మేడారం లాంటి గిరిజన జాతరలకు దేశ, విదేశీ పర్యాటకులను ఆహ్వానించేలా ప్రణాళికలు రూపొందించాలని ఆయన సూచించారు.అటవీ సంపద, వన్య ప్రాణుల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడంతోపాటు ఏజెన్సీ, అటవీ భూముల్లో గిరిజనులకు ఆర్థికపరమైన మేలు జరిగేలా ఆయుర్వేద సంబంధిత ఔషధ మొక్కల తోటలను పెంచాలన్నారు. ఆయుష్ శాఖ, ఆయుర్వేద మందుల కంపెనీలతో ఈ ప్లాంటేషన్లకు సంబంధించి మార్కెటింగ్‌ను అనుసంధానించాలని పేర్కొన్నారు. అటవీ ప్రాంతాల్లో సఫారీ, ఎకో టూరిజానికి హైదరాబాద్‌వాసుల్లో ఆదరణ ఉందని, ఈ విధమైన పర్యాటకాభివృద్ధి ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వాలని భట్టి చెప్పారు. అటవీ ప్రాంతాల్లో వివిధ అవసరాలకు సోలార్ పవర్ యూనిట్లను ఏర్పాటు చేయాలన్నారు.దేవాదాయ, అటవీ శాఖలకు సంబంధించి ప్రతిపాదిత బడ్జెట్ నిధులను ఉదారంగా కేటాయించాలని అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు, ఎండోమెంట్స్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సునీల్ శర్మ, పర్యావరణ, అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి వాణీప్రసాద్, దేవాదాయ కమిషనర్ అనీల్ కుమార్, పీసీసీఎఫ్ డోబ్రియల్ పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలు తొలగిస్తున్న బల్దియా అధికారులు



వరంగల్, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: గ్రేటర్ వరంగల్ చౌరస్తాలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపట్టారని వర్ణం షాపింగ్ మాల్ భవనం తొలగించే కార్యచరణ మంగళవారం బల్దియా అధికారులు చేపట్టారు. అనుమతులు తీసుకోకుండా కమర్షియల్ భవనం నిర్మించి, వాణిజ్య కార్యకలాపాలు నిర్వహిస్తూ, రోడ్డు స్థలాన్ని ఆక్రమించుకుని నిబంధనలకు విరుద్ధమైన భవనాలు ఉంటే, తీసేయాలంటూ సిటీ ప్లానర్ బానోతు వెంకన్న ఆదేశాలు జారీ చేశారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టిన వారు కమర్షియల్ కాంప్లెక్స్ అక్రమ నిర్మాణాలు వెంటనే తొలగించాలని బల్దియా అధికారులు సూచన చేస్తున్నారు. టాస్క్ ఫోర్స్ అధికారుల ఆధ్వర్యంలో కూల్చి వేసేంత వరకు చూడొద్దని హెచ్చరిస్తున్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడే ఏ ఒక్కరిని ఉపేక్షించబోమంటున్నారు. పలు షాపింగ్ మాల్స్ లలో స్టిల్ట్ కొరకు నిర్మించిన దానిలో పార్కింగ్ కు కాకుండా నిర్మాణాలు ఉన్నట్లైతే వెంటనే తొలగించుకోవాలని సూచించారు. తమ బృందం వచ్చి కూల్చే అవకాశం కల్పించవద్దని హెచ్చరించారు.

# సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన



గోదావరిఖని, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: వికసిత భారత్ సంకల్ప యాత్రలో భాగంగా మంగళవారం గోదావరిఖని విట్టల్ నగర్ లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమనికి బీజేపీ దళిత మోర్చా జాతీయ కార్యదర్శి యస్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు భారత ప్రధాని నరేంద్రమోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పతకాలపై ప్రజలకు స్క్రీన్ (ఎల్ఈడి) ద్వారా వివరించడం జరిగింది. భారత ప్రధాని పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పతకాలు ప్రవేశ పెట్టారని చెప్పారు. మహిళల కోసం ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు, ప్రతీ ఒక్కరికి వైద్యం, 55 కోట్ల మందికి ఆయుష్మాన్ భవ పేరుతో పేద ప్రజల కోసం ఐదు లక్షల వరకు ఉచిత వైద్యం, నాలుగు కోట్ల పక్క గృహాల నిర్మాణం, దేశంలో 88 కోట్ల మందికి ఉచిత ఆహార ధాన్యాలు ఇస్తున్నారని తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అత్యధిక స్థానాలు గెలుస్తుందని, నరేంద్రమోదీ సారథ్యంలో మూడవసారి బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి రాజేష్, ఉపాధ్యక్షులు మాతంగి రేణుక, బీజేపీ విట్టల్ నగర్ మండల అధ్యక్షులు అడ్డురి రాజేష్, ఏఎన్ ఏం లు, ఆర్పిలు, బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన గ్రామపంచాయితీ భవనం ప్రారంభించిన సర్పంచ్ రమేష్



ఐనవోలు, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: ఐనవోలు మండలం కక్కిరాలపల్లి గ్రామంలో మంగళవారం నూతన గ్రామపంచాయితీ భవనాన్ని సర్పంచ్ కంజర్ల రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆవేశానుసారం భవనాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈజీఎస్ ద్వారా మంజూరైన 20 లక్షల నిధులతో పంచాయతీ భవనాన్ని నిర్మించడం జరిగిందన్నారు. గడిచిన 5 సంవత్సరాల పాలన సమయంలో ఉత్తమ సర్పంచ్ అవార్డ్ పొందడానికి ప్రోత్సహించిన స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పాలకవర్గం సభ్యులు, గ్రామస్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సలహాదారు భాద్యతలకు ఎంపికవడం అభినందనీయం

– డిసిసిబి డైరెక్టర్ కాకిరాల హరి ప్రసాదరావు



తొర్రూరు, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారు, మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డిని మంగళవారం పిఏసిఎస్ చైర్మన్, డిసిసిబి డైరెక్టర్ కాకిరాల హరి ప్రసాదరావు హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు తెలిపిన వివరాల ప్రకారం ఉమ్మడి వరంగల్ జిల్లాలో మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డి ముఖ్యమంత్రి సలహాదారు భాద్యతలకు ఎంపికవడం అభినందనీయం అన్నారు. అనంతరం ఎమ్మెల్సీ అభ్యర్థిగా గెలుపొందిన రాష్ట్ర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ను కలిశారు. వారి వెంట రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# భద్రకాళి దేవస్థానాన్ని దేవాదాయ ధర్మధాయ శాఖ స్థపతి వల్లీ నాయగం



వరంగల్ బ్యూరో, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: వరంగల్ మహానగరంలోని చరిత్ర ప్రసిద్ధి గాంచిన భద్రకాళి దేవస్థానాన్ని మంగళవారం దేవాదాయ, ధర్మధాయ శాఖ స్థపతి వల్లీ నాయగం సందర్శించారు. వారి వెంట దేవాదాయ శాఖ ఈఈ దుర్గా ప్రసాద్, దేవాదాయ శాఖ వరంగల్ జోన్ డిప్యూటీ కమిషనర్ శ్రీకాంతా రావు వున్నారు. ఈ సందర్భంగా దేవాలయ కార్యనిర్వహణాధికారి శేషుభారతి, దేవాలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషులు వారికి పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆలయంలోకి చేరుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు వారికి మహదాశీర్వచనం నిర్వహించి, అమ్మవారి శేష వస్త్రములు బహుకరించి, తీర్థ ప్రసాదాలు అందచేశారు. దేవాదాయ శాఖ డీఈఈ రమేశ్ బాబు, ఏఈఈ చందర్ రావు, సూపరింటెండెంట్ వీరస్వామి తదితరులు వున్నారు.

# తోబుట్టువుపై గొడ్డలితో దాడికి పాల్పడ్డ అన్న

ములుగు, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: ఆస్తి తగాదాతో తోడబుట్టిన చెల్లిపై గొడ్డలితో సొంత అన్న దాడికి పాల్పడిన ఘటన వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పేటలో చోటు చేసుకుంది. మంగళవారం స్థానికుల సమాచారం మేరకు చెల్లె పొన్నం సారక్క అన్న సమ్మయ్య మధ్య గత కొద్ది రోజులుగా ఆస్తి తగాదా విషయంలో వివాదం కొనసాగుతుంది. ఈ క్రమంలో చెల్లె పొన్నం సారక్క పై అన్న సమ్మయ్య గొడ్డలితో దాడి చేయగా, ఆమె అపస్మారక స్థితిలోకి చేరుకుందన్నారు. సమాచారం తెలుసుకున్న వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు సంఘటన స్థలానికి చేరుకొని అపస్మారక స్థితిలో ఉన్న ఆమెని చికిత్సా నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. అనంతరం దాడికి పాల్పడిన సమ్మయ్యను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుని సత్కరించిన మండల నాయకులు



వర్దన్నపేట, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: మండలంలోని బొక్కలగూడెం గ్రామానికి చెందిన కుళ్ల యాకాంతం మంగళవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ వరద రాజేశ్వర్ రావు వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. గత పది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు వరంగల్ జిల్లా కార్యకర్తల్లో దిక్కుతోచని పరిస్థితి ఎదురైంది. ఆయా సందర్భాల్లో కార్యకర్తల్లో చీలికలు ఏర్పడ్డాయి. వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా భాద్యతలు చేపట్టి వరంగల్ జిల్లాలో పార్టీకి పునర్ వైభవం తీసుకువచ్చారని భావించిన ఏకాంతం స్వర్ణక్కని శాలువాతో సత్కరించారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్‌గా మాజీ డిజిపి ?

హైదరాబాద్,జనవరి 23
తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్‌గా మాజీ డిజిపి మహేందర్ రెడ్డిని నియమించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఆయన సమర్థుడైన అధికారిగా పేరు తెచ్చుకున్నా రు. అలాగే నిబద్దత కలిగిన అధికారిగా పేరుంది. దీంతో ఆయన పేరును సిఫార్స్ చేసినట్లు తెలుస్తోంది.

కమిషన్‌లో నియామకానికి ప్రభుత్వం దరఖాస్తులు ఆహ్వానించింది. ఛైర్మన్ పదవి కోసం 50 మంది, సభ్యుల కోసం 321 మంది దరఖాస్తు చేసుకున్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి , న్యాయశాఖ కార్యదర్శి తిరుపతి, సాధారణ పరిపాలన శాఖ కార్యదర్శి నిర్మలతో కూడిన స్క్రీనింగ్ కమిటీ దరఖాస్తులను పరిశీలించింది. టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్‌గా విశ్రాంత ఐపీఎస్ అధికారి మాజీ డీజీపీ మహేందర్‌రెడ్డి నియామకం అయ్యే అవకాశం ఉంది. ఛైర్మన్ పదవి కోసం మాజీ డీజీపీ మహేందర్‌రెడ్డితో పాటు మరో ఇద్దరి పేర్లను స్క్రీనింగ్ కమిటీ పరిశీలించింది. అయితే తెలంగాణకు చెందిన మహేందర్ రెడ్డికే ఎక్కువ అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. పరీక్షలను పారదర్శకంగా, కట్టుదిట్టంగా నిర్వహించే వ్యక్తికే బాధ్యతలు అప్పగించాలని సీఎం రేవంత్‌రెడ్డి భావిస్తున్నారు. ఈ నేథ్యంలోనే టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్ బాధ్యతలను విశ్రాంత ఐపీఎస్‌కు అప్పగించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.

ఛైర్మన్ పదవి కోసం మహేందర్‌రెడ్డితో పాటు ఓ విశ్రాంత అధికారి, త్వరలో రిటైర్ అవనున్న మరో ఐపీఎస్ అధికారి పేర్లను ఎంపిక చేసినట్లు సమాచారం. వీరిలో మహేందర్‌రెడ్డి ఒక్కరే తెలంగాణకు చెందిన వ్యక్తి కావడ ంతో... ఆయననే ఎంపిక చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.ం

టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్ నియామకఫైలును... గవర్నర్ తమిళిసై ఆమోదం కోసం ప్రభుత్వం పంపినట్లు తెలుస్తోంది. గత ప్రభుత్వ హయాంలో ప్రశ్నాపత్రాలు లీక్ కావడం, పరీక్షల నిర్వహణలో బోర్డు విమర్శల పాలయింది. పరీక్షపేపర్ లీకులో బోర్డులో పని చేసే ఉద్యోగులే ఉండటం రాజకీయ దుమారం రేపింది. మళ్లీ ఇలాంటి ఘటనలు జరగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది.

నిబంధనల ప్రకారం బోర్డులో ఛైర్మన్, 10 మంది సభ్యులు ఉండాలి. ప్రస్తుతం ఇద్దరు సభ్యులు మాత్రమే ఉన్నారు. ఛైర్మన్ పదవితో పాటు 8 మంది సభ్యుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇద్దరు సభ్యులను పరిగణనలోకి తీసుకుంటే ఛైర్మన్‌తో పాటు తొమ్మిది మంది సభ్యుల్ని ప్రభుత్వం నియమించాల్సి ఉంది.

బోర్డులో కీలకమైన కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ పోస్టు కూడా ఖాళీగా ఉంది. నిబంధనల ప్రకారం ఇతర రాష్ట్రాలకు చెందిన, తెలంగాణ ఐఏఎస్ ను ఈ పోస్టులో నియమిం చాల్సి ఉంటుంది.

గతంలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ గా పని చేసిన ఐఏఎస్ అధికారి సంతోష్...జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్‌గా నియమితులయ్యారు.

అప్పటి నుంచి ఈ పోస్టు ఖాళీగా ఉంది.కొత్త బోర్డు సభ్యులను నియమించిన తర్వాత పోటీ పరీక్షలు నిర్వహించాలని సర్కార్ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. టీఎస్‌పీఎస్సీని పూర్తిగా ప్రక్షాళన చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. ఇతర రాష్ట్రాల పబ్లిక్ సర్వీసు కమిషన్ అనుసరిస్తున్న విధివిధానాలను అధ్యయనం చేసేందుకు ఉన్నతాధికారుల కమిటీని ఏర్పాటు చేశారు. కేరళ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మెరుగైన విధానాలను కమిటీ అధ్యయనం చేసింది. కొన్ని రాష్ట్రాల పబ్లిక్ సర్వీసు కమిషన్ల పనితీరును పరిశీలించనుంది. తర్వాత అధ్యయన నివేదిక సభ్యులు ప్రభుత్వానికి అందజేయనున్నారు.

కమిషన్‌లో పలు మార్పులు జరిగే అవకాశంద ఉంది. యూపీఎస్సీ ఛైర్మన్‌ను కలిసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి...పోటీ పరీక్షల నిర్వహణ పారదర్శకంగా నిర్వహించేందుకు సలహాలను కోరారు.

కొత్త బోర్డు నియమించిన వెంటనే ప్రభుత్వ శాఖల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేసే అవకాశం ఉంది. గ్రూప్-2 పరీక్షలతో ఇప్పటి వరకు పరీక్షల తేదీలు ప్రకటించని నోటిఫికేషన్లకు షెడ్యూలు ప్రకటించనుంది.

## ఎన్నికల హామీలను అమలు చేస్తున్నాం

మేనిఫెస్టో కమిటీ భేటీలో మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్,జనవరి 23 ఎన్నికల ముందు ఒక మంచి మేనిఫెస్టో అందించగలిగామని ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. మంగళవారం మంత్రి అధ్యక్షతన టీపీసీసీ మేనిఫెస్టో కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ... రాష్ట్రంలో అన్నింటికంటే మంచి మేనిఫెస్టో ఇవ్వగలిగామన్నారు. మేనిఫెస్టోలో ఆరు గ్యారంటీలు ఇచ్చామని.. అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలు అమలు చేసే దిశగా అడుగులు వేశామని చెప్పుకొచ్చారు. ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక రెండో రోజు మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, ఆరోగ్యశ్రీలో పది లక్షల ఆరోగ్య పథకాన్ని అందించామ న్నారు. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తామని స్పష్టం చేశారు.

ప్రజలు కాంగ్రెస్ పార్టీపై ఎంతో విశ్వాసాన్ని చూపారన్నారు. ప్రతిపక్ష పార్టీ చేస్తున్న విమర్శలు చాలా తొందరపాటుగా ఉన్నాయని మండిపడ్డారు. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను నేరవేర్చుతామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. హామీల అమలుపై సమీక్ష చేశామని.. వంద రోజుల్లో అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. వచ్చే నెల నుంచి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ హామీ నేరవేరబోతుందన్నారు. కేసీఆర్ సర్కార్ నిర్వాకం వల్ల రాష్ట్రం గుల్ల అయ్యిందని విమర్శించారు. అందుకే హామీల్లో కాస్త జాప్యం నడుస్తోందన్నారు. నిరుద్యోగ భృతి మొదలుకుని డబుల్ బెడ్ రూంల వరకు అన్ని హామీలను బీఆర్ఎస్ విస్మరించిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఒక్క సీటు రాదన్నారు. మాజీ మంత్రి జగదీష్ రెడ్డి జైలుకు పోవడం ఖాయమన్నారు. కాళేశ్వరంతో పాటు అన్ని అక్రమాలపై విచారణ కొనసాగుతోందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత 30 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరబోతున్నారంటూ తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. యాదాద్రి,

## అయోధ్యకు ప్రత్యేక రైళ్లు

భక్తుల కోసం స్పెషల్ ట్రైన్స్

హైదరాబాద్,జనవరి23: అయోధ్య అందుబాటులోకి రావడంతో ఇప్పుడంతా అక్కడికి వెళ్లేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఇందుకోసం ట్రావెల్ ప్లాన్‌లో ఉన్నారు. ఈ క్రమంలో దేశవ్యాప్తంగా అయోధ్యకు వెయ్యి ప్రత్యేక రైళ్లను వేయడం జరిగింది. బీజేపీ ఆధ్వర్యంలో అయోధ్యకు తెలంగాణ నుంచి రైళ్లు వేశారు. ఈనెల 29 నుంచి ఫిబ్రవరి 15 వరకూ కేంద్రం అయోధ్యకు రైళ్ళు నడపనుంది.పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా అయోధ్యకు తెలంగాణ భక్తులు వెళ్లనున్నారు. పార్లమెంట్ పరిధిలోని ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 200 మందికి అవకాశం కల్పించారు. అయోధ్యకు వెళ్ళి రావడానికి 5 రోజుల సమయం పడుతోంది. ప్రతి బోగికి ఒక ఇన్‌చార్జి... ప్రతి రైలుకు 20 బోగీలు ఉంటాయి. ఒక్కో ట్రైన్‌లో 14 వందల మందికి అవకాశం కల్పించనున్నారు. సికింద్రాబాద్, కాజీపేట రైల్వేస్టేషన్ల నుంచి ట్రైన్స్ ప్రారంభం కానున్నాయి.

## జనమే జగన్‌ను గద్దె దింపుతారు

**స్టార్ కాంపెయినర్ వ్యాఖ్యలపై సోమిరెడ్డి ఆగ్రహం**

అమరావతి,జనవరి 23 ఉరవకొండ సభలో ముఖ్యమంత్రి జగన్ చెప్పిన స్టార్ క్యాంపెయినర్ల అంశంపై తెలుగుదేశం మండిపడింది టీడీపీ నేత సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఎక్స్ వేదికగా స్పందిస్తూ... ఈ రోజు జగన్ చెప్పింది 100 శాతం నిజమని.. 2024 ఎన్నికలకు జనమే స్టార్ క్యాంపెయినర్లు అని చెప్పుకొచ్చారు. ఈ ప్రభుత్వాన్ని గద్దె దింపే ఎన్నికల యుద్ధంలో సామాన్య ప్రజలే స్టార్ క్యాపెంయినర్లన్నారు. జగన్‌ను నమ్మి మోసపోయిన ప్రతి నిరుద్యోగి ఒక స్టార్ క్యాంపెయినర్ అని అన్నారు. దగా పడ్డ ప్రతి అన్నదాత ఒక స్టార్ క్యాంపెయినర్ అని అన్నారు. ప్రభుత్వ బాదుడుతో బలైన ప్రతి పేదవాడు ఒక స్టార్ క్యాంపెయినర్ అన్నారు. అణిచివేతకు గురైన ప్రతి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సోదరుడు కూడా వైసీపీని కూల్చే స్టార్ క్యాంపెయినర్లు అంటూ సోమిరెడ్డి చంద్రమోహన్ ట్వీట్ చేశారు.
ఉరవకొండలో వైఎస్సార్ ఆసరా కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ.. చంద్రబాబుకు స్టార్ క్యాంపెనర్లు ఉన్నారని.. పక్క రాష్ట్రంలో నివసిస్తున్న పవన్ కళ్యాణ్, పురందేశ్వరి, ముగ్గురు మీడియా అధిపతులు చంద్రబాబు నాయుడుకు స్టార్ క్యాంపెనర్లే అంటూ విమర్శించారు. రాష్టాన్ని అడ్డంగా విభజించిన కాంగ్రెస్‌లో చంద్రబాబు స్టార్ క్యాంపెనర్లు ఉన్నారని అన్నారు. చంద్రబాబు కోసం పనిచేసే స్టార్ క్యాంపెనర్లు మేధావులుగా ఫీలవుతున్నారని ఎద్దేవా చేశారు. 'ప్రతి పేద ఇంటికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్న మీ బిడ్డకు స్టార్ క్యాంపెనర్లు లేరు. మీ బిడ్డకు ఉన్న స్టార్ క్యాంపెనర్లు మీరే' అని సీఎం జగన్ పేర్కొన్నారు.

## పులులును చంపడం నేరం

– అలాంటి చర్యలను సమించేది లేదు
– సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు

కాగజ్ నగర్,జనవరి 23 అటవీ ప్రాంతాల్లోని పులుల సంరక్షణలో అటవీ శాఖ అధికారులకు అందరూ సహకరించాలని సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు అన్నారు. ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలం వంజిరి గ్రామంలో మంగళవారం అటవీ అధికారుల అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పులి దాడిలో మరణించిన పశువుల యజమానులకు చెక్కులు పంపిణీ చేశారు. పులులకు క్రిమి సంహారక మందులు, కరెంట్ వైర్లు పెట్టి అంతమొందించడం దారుణమని ఎమ్మెల్యే పాల్వాయి అన్నారు. తమ పశు వులను దాడి చేసి చంపేస్తున్నాయనో.. తమపై దాడి చేస్తున్నాయనే భయంతో రైతులెవరూ ఇలాంటి దుందుడుకు చర్యలకు పాల్పడవద్దని సూచించారు. అలా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే, పోడు రైతులు దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న అటవీ భూముల విషయంలోనూ అటవీ అధికారులు వారిని ఇబ్బంది పెట్టడం మానుకోవాలని సూచించారు. వారి జీవన భృతి విషయంలో సానుకూలంగా వ్యవహరించాలని కోరారు. ఉన్న భూమిని వదిలేది లేదు, కొత్త భూమిని కొట్టేది లేదు అనే నినాదాన్ని గ్రామస్థులు, రైతులు, అటవీ శాఖ అధికారులు అమలు చేయాలని చెప్పారు. అనంతరం పులి దాడిలో చనిపోయిన పశువుల యజమానులకు చెక్కుల పంపిణీ, స్కూల్ పిల్లలకు అటవీ శాఖ అధికారుల అధ్వర్యంలో బ్యాగుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి శ్రీ నీరజ్ కుమార్, జెడ్పీ ఇంఛార్జీ ఛైర్మన్ కోనేరు కృష్ణ రావు,
రూరల్ సీఐ నాగరాజు, రమాదేవి, ఎస్ఐ సానియా, సర్పంచ్ లు ముంజం రమేష్, పుల్ల అశోక్, జంగు, లబ్దిదారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రత్యేకహోదా కోసం ఏం చేశారో చెప్పండి

శ్రీకాకుళం,జనవరి 23: ప్రత్యేక మోదా సాధిస్తామని అన్నవారు ఎక్కడ పోయారని పిసిసి చీఫ్ షర్మిల ప్రశ్నించారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపిలు బిజెపికి ఊడిగం చేస్తున్నారని మండిపడ్డారు.ఏపీ ప్రజలు బీజెపికి చెందిన ఒక్క ఎమ్మెల్యేను గాని ఎంపీని గానీ గెలిపించారా అని అడిగారు. కానీ 23 మంది లోక్‌సభ సభ్యులు, రాజ్యసభ సభ్యులందరూ బీజేపీకి బానిసలు అయ్యారని ఘాటుగా స్పందించారు. ఏపీనీ ఈరోజు బీజేపీ ఏలుతోందన్నారు. ప్రత్యేక హోదా ఎందుకు ఇవ్వరని బీజేపీని జగన్ ఒక్కరోజైనా ప్రశ్నించింది లేదన్నారు. కేంద్రం మెడలు వంచైనా ప్రత్యేక హోదా తెస్తామన్నారు.. మరి ఇచ్చిన హామీ ఏమైంది.. దీనికి సమాధానం చెప్పాలని నిలదీశారు. వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టి రాజకీయంగా దూకుడు పెంచారు. ఇచ్చాపురం నుంచి తన యాత్రను చేపడతానన్నారు. అందులో భాగంగా ఇచ్చాపురంలో ప్రజలతో మమేకమయ్యారు. కాంగ్రెస్ పార్టీ వైఎస్ఆర్ పై కేసు పెట్టిందని ఆరోపిస్తున్నారు. కానీ అది నిజం కాదు. వాస్తవం వేరే ఉందన్నారు. సోనియా గాంధీ, రాజశేఖర్ రెడ్డిని ఎంతగా గౌరవిస్తుందో ఆమెను కలిసినప్పుడు నాకు అర్థం అయిందన్నారు. రాజీవ్ గాంధీ చనిపోయాక ఆయన పేరు కూడా సీబీఐ లిస్టులో చేర్చారు అన్నారు. ఆ బాధ ఎలా ఉంటుందో నాకు తెలిసికూడా రాజశేఖర్ రెడ్డి పేరు పెట్టగలనా అని తన చేతిలో చేయి పెట్టి కళ్ళల్లోకి చూసి చెప్పారన్నారు. ఇది తెలియక చేసిన పొరపాటు కావచ్చు, తెలిసి చేసింది అయితే కాదన్నారు. ఇది రాజశేఖర్ రెడ్డి రక్తం, రాజశేఖర్ రెడ్డి బిడ్డ చెబుతున్న మాట అని ప్రజలకు తెలియజేశారు. రాజశేఖర్ రెడ్డి ఏ రోజు బీజేపీ సిద్దాంతాలతో ఏకీభవించలేదు. ఎందుకంటే బీజేపీ ఒక మతతత్వ పార్టీ అని ఆరోపించారు. ఈరోజు ఏపీలో జరుగుతున్న పరిస్థితులు గమనిస్తే చాలా బాధాకరంగా ఉందన్నారు. ఆంధప్రదేశ్ ప్రభుత్వం, ఎమ్మెల్యేలందరూ బీజేపీకి ఊడిగం చేస్తున్నారని విమర్శించారు. అంతే కాకుండా ఆ పార్టీకి బానిసలు అయిపోయారని స్పందించారు. ఏపీ ప్రజలను కూడా ఆ పార్టీకి బానిసలు చేయాలని చూస్తున్నట్లు వివరించారు. ఆంధప్రదేశ్ మేలు కోరుకుంటున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అని చెప్పుకొచ్చారు. రాజశేఖర్ రెడ్డి గారి ఆఖరి కోరిక రాహుల్ గాంధీని ప్రధాని చేయడం అని పేర్కొన్నారు. మనసుపెట్టి ప్రజలంతా ఆలోచించండి.. రాజశేఖర్ రెడ్డి బిడ్డను ఆశీర్వదించండని కోరారు.

## నేతాజీ అదృశ్యం..

**ఆ విషయం తెలియకపోవడం దేశానికే అవమానకరం!**



కోల్‌కతా: నేతాజీ సుభాష్ చంద్రబోస్ అదృశ్యమై ఏళ్లు గడుస్తున్నా.. ఆయనకు ఏమైందనే విషయం కాని, ఆయన మరణించిన తేదీ కాని దేశ ప్రజలకు ఇప్పటికీ తెలియకపోవడం అవమానకరమని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పేర్కొన్నారు.నేతాజీ అదృశ్యంపై దర్యాప్తు చేస్తామని హామీ ఇచ్చిన భాజపా ప్రభుత్వం.. దాన్ని ఇంతవరకు నిలబెట్టుకో లేదని విమర్శించారు.'ఎన్నో ఏళ్లు గడుస్తున్నా.. నేతాజీ చనిపోయిన తేదీ తెలియకపోవడం దేశ దురదృష్టం. ఆయనకు ఏమైందో మనకు తెలియదు. నిజంగా దేశానికి ఇది సిగ్గుచేటు' అని మమతా బెనర్జీ పేర్కొన్నారు. నేతాజీ 127వ జయంతి సందర్భంగా కోల్‌కతాలోని ఆయన విగ్రహానికి నివాళుల ర్పించిన ఆమె.. భాజపా ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు.నేతాజీ అదృశ్యంపై దర్యాప్తు చేస్తామని అధికారంలోకి వచ్చే ముందు భాజపా హామీ ఇచ్చింది. 20 ఏళ్లుగా నేతాజీ జన్మదినం నాడు జాతీయ సెలవు ప్రకటించాలని ప్రయత్నాలు చేస్తున్నా అవి విఫలమయ్యాయి. నన్ను క్షమించండి' అని మమతా బెనర్జీ పేర్కొన్నారు. రామమందిరంలో బాల రాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలకు ఒక పూట సెలవు ప్రకటించడాన్ని ప్రస్తావించిన దీదీ..


## నల్లగండ బిఆర్ఎస్‌లో ముసలం ?

గుత్తా తీరుపై జగదీశ్ ఆగ్రహం
ఓటమికి కారణం ఆయనేనంటూ వ్యాఖ్యలు
రంగంలోకి దిగి సర్దిచెప్పిన కెటిఆర్
కొడుకు ఎంపి సీటు కోసం గుత్తా పట్టు

నల్లగొండ,జనవరి23 ఉమ్మడి నల్లగొండ బిఆర్ఎస్‌లో మెల్లగా ముసలం పుడుతోంది. మొన్నటి ఎన్నికల్లో సూర్యాపేట నుంచి మంత్రి జగదీవ్ రెడ్డి ఒక్కరే గెలుపొందారు. దీంతో ఆయన ఇతర నేతలపై పెత్తనం చెలయిస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి. మండలి ఛైర్మన్ గుత్తా సుకేందర్ రెడ్డి తీరుపైనా ఆయన వ్యాఖ్యలు చేయడంతో ఇప్పుడు సమస్య రాజుకుంది. ఆయన వల్లనే పార్టీ ఓడిందని వ్యాఖ్యలు చేశారు. అయితే దీనిపై గుత్తా కూడా గట్టిగానే సమాధానం ఇవ్వాలని అనుకున్నారు. అయితే కెటిఆర్ వెంటనే రంగంలోకి దిగి ఆయనను బుజ్జగించారని తెలుస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో నల్లగొండ జిల్లాలో బీఆర్ఎస్ అభ్యర్థుల ఓటమికి తానే కారణమైతే ఖమ్మం, మహబూబ్ నగర్ , వరంగల్ జిల్లాలో ఓటమికి ఎవరు కారణమని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రశ్నించారు. ఎన్నికల్లో గాలి వచ్చింది.. పార్టీ ఓడిపోయిందన్నారు. అభివృద్ధి చేసిన మంత్రులు కూడా ఓడిపోయారని చెప్పారు. ఖమ్మం, మహబూబ్ నగర్ జిల్లాల్లో ఎంపీ సీట్లతో పాటు నల్గొండ సీటు విషయంలో కూడా టఫ్ ఫైట్ ఉందన్నారు గుత్తా. పార్టీ అవకాశం ఇస్తే తన కొడుకు అమిత్ భువనగిరి లేదా నల్లగొండ సీటు నుంచి లోక్ సభకు పోటీ చేస్తారని చెప్పారు. దీనిపై మరో మూడు నాలుగు రోజుల తర్వాత అధిష్టానం క్లారిటీ వస్తుందన్నారు. ఇదే విషయాన్ని కెటిఆర్‌కు సూచించానని అన్నారు. కాంగ్రెస్ కు తాను దగ్గరయ్యేది ఉంటే బీఆర్ఎస్ నుంచి తన కొడుక్కి టికెట్ ఎందుకు అడుగుతానని గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రశ్నించారు. తనపై కొందరు కావాలని బురద వేసే ప్రయత్నంలో ఉన్నారని పరోక్షంగా జగదీశ్ రెడ్డిపై మండిపడ్డారు. తాను పార్టీ వీడుతానని ప్రచారం చేయడం దుర్మార్గమని అన్నారు. ఇకపోతే కృష్ణా ప్రాజెక్టులు కేంద్రం పరిధిలోకి వెళ్తే తెలంగాణకు గొడ్డలి పెట్టు లాంటిదని అభిప్రాయపడ్డారు. సాగు, తాగు నీళ్లకు ఇబ్బంది అవుతుందని చెప్పారు. కృష్ణా బేసిన్ ప్రాజెక్ట్ లు కెఆర్‌ఎంబి పరిధిలోకి పోకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని చెప్పారు. ఉప ఎన్నికలు కాబట్టి ఎమ్మెల్యే కోటాలో రెండు ఎమ్మెల్సీ ఎన్నికలు వేరువేరుగా జరిగాయన్నారు. బిఆర్ఎస్ బలంగానే ఉందని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధిస్తామని గుత్తా చెప్పారు.

## భారత్‌తో వివాదం వేళ.. మాల్దీవుల దిశగా చైనా పరిశోధక నౌక

దిల్లీ: భారత్-మాల్దీవుల మధ్య వివాదం రాజుకొన్న వేళ.. హిందూ మహాసముద్రంలో చైనా పరిశోధక నౌక కదలికలు చర్చనీయాంశంగా మారాయి. మాలె దిశగా ప్రయాణిస్తున్న 'షియాంగ్ యాంగ్ హాంగ్ 03' నౌకపై మన నేవీదృష్టిసారించింది.
అది అక్కడున్న విషయం తమకు తెలుసని అధికారులు మీడియాకు వెల్లడించారు. దాని కదలికల్ని నిశితంగా గమనిస్తున్నామన్నారు. ప్రస్తుతానికి ఇండియన్ ఈఈజెలో దాని కార్యకలాపాలు మొదలైనట్లు ఇంకా తమ దృష్టికి రాలేదని వెల్లడించారు. కొన్ని వారాల్లో ఇది మాల్దీవుల తీరానికి చేరుతుందని సమాచారం. గతంలో ఇదే తరహా నౌక శ్రీలంక తీరంలో నిఘా కార్యకలాపాలు నిర్వహించడంపై భారత్ అభ్యంతరం వ్యక్తం చేసింది. (%×అఎఖు



2019లో భారత ఈఈజెడ్‌లోకి అనుమతి లేకుండా చైనా నౌక ప్రవేశించింది. ఆ వెంటనే మనం దానిని తరిమివేశాం. ఈ తరహా చైనా నౌకలు గతేడాది వరకు శ్రీలంకలో లంగరేశాయి. కానీ, ఈ సారి కొలంబో ఇందుకు అంగీకరించ లేదు. ఈ నౌకలు సైనిక-పౌర ప్రయోజనాలకు సంబంధించనవని భారత అధికారులు ఆరోపిస్తున్నారు. వాటిలోని సాధనాలు నిఘా సమాచారాన్ని సేకరిస్తాయని అనుమానం వ్యక్తం చేశారు. ఇవి భారత్‌లో కొన్ని వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రాంతాలు , గగన తలంపై నిఘా ఉంచగలవు. మన పోర్టులు, అణు కేంద్రాలపై కూడా ఓ కన్నేయగలవని తెలుస్తోంది. అయితే, తమ పరిశోధక నౌకను సాధారణ దృష్టితో చూడాలని గతంలో భారత్‌ను ఉద్దేశించి చైనా వ్యాఖ్యానించింది.
మాల్దీవుల కొత్త అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జుకు చెందిన పీపుల్స్ నేషనల్ కాంగ్రెస్.. చైనా అనుకూల పార్టీగా పేరుగాంచింది. దానికి తగ్గట్టే ఆయన భారత్‌తో వివాదం వేళ.. బీజింగ్‌లో పర్యటించారు. తమ దేశంలోని సైన్యాన్ని వాపస్ తీసుకోవాలని భారత్‌ను కోరారు. ఈ క్రమంలోనే తాజా పరిణామం చోటుచేసుకుంది

# 24 ఏళ్ల తర్వాత శీతాకాలంలో రంజాన్..

రంజాన్.. ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు ఘనంగా జరుపుకునే పండగ. రంజాన్ నెల ప్రారంభం కోసం ముస్లీంలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తుంటారు. అయితే, ఈసారి రంజాన్ ను ముస్లింలు..

24 ఏళ్ల తర్వాత వింటర్ సీజన్ లో జరుపుకోనున్నారు. శీతాకాలం.. డిసెంబర్ 21న ప్రారంభమై మార్చి 20తో ముగుస్తుంది. ఖగోళ శాస్త్ర లెక్కల ప్రకారం.. సౌదీ అరేబియాలో రంజాన్ నెల మార్చి 10న ప్రారంభం కానుండగా.. భారత్ లో మాత్రం మార్చి 11న ప్రారంభమయ్యే అవకాశం ఉంది.

షవ్వాల్ నెలవంకను బట్టి రంజాన్ నెల వ్యవధి 29 లేదా 30 రోజులు ఉండవచ్చు. చంద్రుని వీక్షించే సంప్రదాయం ఆధారంగా




రంజాన్ ప్రారంభానికి సంబంధించిన ఖచ్చితమైన తేదీని నిర్ధారిస్తారు. ఇస్లామిక్ క్యాలెండర్‌లో రంజాన్ అత్యంత పవిత్రమైన నె. ముహమ్మద్ ప్రవక్తకు ఖురాన్ అవతరించిన నెలగా రంజాన్ ను భావించి ముస్లింలు సెలబ్రేట్ చేసుకుంటారు. ఈ నెల ప్రారంభం నుచి ముస్లింలు తెల్లవారుజాము నుండి సాయంత్రం వరకు ఉపవాసం ఉంటారు. ఉపవాస సమయంలో ఆహారంతోపాటు పానీయాలను కూడా తీసుకోకుండా పవిత్రంగా ఉంటారు.

# సంపాదకీయం

## పన్నుల హేతుబద్ధతతోనే రామరాజ్యం !

రామరాజ్య స్థాపనకు కంకణం కట్టుకున్న ప్రధాని నరేంద్రమోడీ..అందుకు అనుగుణంగా అడుగులు వేయాల్సి ఉంది. మోడీ సమర్థత కారణంగానే అయోధ్య రామమందిర వివాదం సమసింది.దాదాపు 500 ఏళ్లనాటి సమస్యకు పరిష్కారం దక్కింది. ఈ వివాదంలో ఎందరో అసువులు బాసారు. ఇది రావణకాష్టం లా ఇలాగే ఉంటుందా అన్న భయాలు ఉండేవి. అలాగే మోడీ సమర్థత కారణంగానే కాశ్మీర్‌లో 370 ఆర్టికల్ రద్దయ్యింది. ఆయన సమర్థత కారణంగానే పలు సమస్యలు పరిష్కారం అవుతున్నాయి. ఈ క్రమంలో ఇక సామాన్యుల బతుకులు బాగుపడేలా చర్యలకు పూనుకోవాల్సి ఉంది. ఇవే ఇప్పుడున్న ప్రధాన సవాళ్లుగా గుర్తించాలి. క్షేత్రస్థాయిలో ప్రజలను కలుసుకుంటేనే ఈ సమస్యలు అర్థం అవుతాయి. ప్రధానంగా ఆహార ధాన్యాల ధరలను అదుపు చేయడం, పెట్రో ధరలను జిఎస్టీ పరిధిలోకి తీసుకుని రావాల్సి ఉంది. ఎందు కంటే ఏకీకృతపన్ను విధానం గురించి చెబుతున్న మోడీ ఇక్కడ మాత్రం ఇంకా వ్యాట్ అమలు చేయడం సరికాదు. అలాగే జిఎస్టీతో చాలా ఇబ్బందులు ఉన్నాయి. ప్రధానంగా జిఎస్టీని వ్యాపారులు కట్టే పన్నుగా చూడరాదు. ఇది నేరుగా ప్రజలపై భారం పడుతోంది. దీంతో బంగారం కొనేవాళ్లకు, ఇళ్లు కొందామను కున్న వారికి, ఇన్సూరెన్స్ తీసుకుంటున్న సామాన్య, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలవుతు న్నారు. మోయలేనంతగా పన్నుల భారం ప్రజల నడ్డి విరుస్తోంది. ఇన్‌కమ్ టాక్స్ కూడా వెసలుబాటు చూడాలి. నెలకు లక్షా 70 వేల కోట్ల ఆదాయం జిఎస్టీ ద్వారా వస్తుందని అనుకోవడం సరికాదు. హేతు బద్ధీకరణ చేస్తే 2 లక్షల కోట్లు కూడా రాబట్టవచ్చు. ఈ క్రమంలో ఎన్నికలకు వెళుతున్న వేళ సామాన్యుల గుండె చప్పుడు వినాలి. సామాన్యుల మన్‌కీ బాత్ వింటేనే సమస్యలు తెలుస్తాయి. ఢిల్లీలో అధికారులతో కూర్చుంటే సమస్యలు అర్థం కావు. జిఎస్టీ గురించి చర్చ పెట్టాలి. మరో వారం రోజుల్లో పార్లమెంట్ ముందుకు బడ్జెట్ ప్రతిపాదనలు రానున్నాయి. ఎన్నికల ముందు ఓటాన్ అకౌంట్‌కు వెళతారు. ఇప్పటికే ఏ రంగానికి ఎంత కేటాయింపులో నిర్ణయించి ఉంటారు. అయితే ఎన్నికల కు ముందు అన్న ధోరణి చాలాకాలంగా నడుస్తోంది. అలా కాకుండా దేశంలో ప్రజలు తమ బతుకులు తాము బతికేలా చూడాల్సిన అవసరం ఉంది. పెట్రో, గ్యాస్, ఇంటి కొనుగోళ్లు, ఉద్యోగాలకు అవసరమైన అవకాశాలు రావాలి. కేంద్రంలో ఉన్న బిజెపి కావచ్చు..రాష్ట్రాల్లో ఉన్న ముఖ్యమంత్రులు కావచ్చు... ప్రజలను దృష్టిలో పెట్టుకుని, వారి అవసరాలను దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగడం లేదు. ఉన్న దాంట్లో సర్దుకుని బతుకుదామనుకున్న ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారు. పన్నుల భారంతో ప్రజల నడ్డి విరుగుతోంది. భవిష్యత్తు మీద, దేశ ప్రజల మీద ఆలోచనలు లేని ప్రభుత్వాలు ప్రజల మీద స్వారీ చేస్తున్నాయి. కరోనాతో పూర్తిగా దివాళా తీసిన ప్రజలపై ధరలతో దాడులు చేస్తున్నారు. వారి నడ్డివిరిగి లేవలేని విధంగా మోదుతున్నారు. అధికార దండం ఉందికదా అన్న రీతిలో పాలకుల తీరు ఉంది. సామాన్యుడు బతకడమెలా అన్నది ప్రభుత్వాలు ఆలోచించడం లేదు. ఏం చేస్తే బాగుపడతారు..ఎలా చేస్తే ఉపాధి దొరుకుతుంది..ఏ పథకాల వల్ల నిరుద్యోగం పోతుంది.. ఏం చేస్తే రైతులు బతుకుతారు.. నిరుద్యోగు లకు ఉపాధి లేదా ..ఉద్యోగం కల్పించడం ఎలా అన్నఆలోచనలను పాలకులు విస్మరించారు. తాము చేసేదే గొప్ప అన్న రీతిలో పాలకలు ముందుకు సాగుతున్నారు. దేశంలో ఇంధన ధరలు చూస్తుంటే పాలకుల నిర్లక్ష్యానికి ప్రజలు బలవుతున్నారు. డబ్బు సంపాదనే ధ్యేయంగా కేంద్రం సామాన్యుల గురించి మాట్లాడడం లేదు. చాయ్‌వాలానని ఘనంగా చెప్పు కుంటున్న ప్రధాని మోడీ గతంలో మూడుసార్లు ముఖ్యమంత్రిగా..రెండు సార్లు ప్రధానమంత్రిగా వెలుగొందుతున్నా.. సామాన్యుల నాడి పట్టడంలో విఫలమయ్యారు. అయోధ్య ప్రారంభోత్సవంలో రామరాజ్యం గురించి ప్రస్తావించారు కనుక..ఇప్పటికైనా ప్రజల మన్‌కీ బాత్ అర్థం చేసుకోవాలి. జిఎస్టీ పేరుతో లక్షల కోట్లు వసూలు చేయడం పరమావధిగా బిజెపి ప్రభుత్వం సాగుతోంది. గతంలో ఎన్నడూ లేనివిధంగా రికార్డు స్థాయిలో పెట్రోల్, డీజిల్,గ్యాస్ ధరలు పెరిగాయి. పెట్రోల్, డీజిల్ ధరలతో ఓరకంగా చెప్పాలంటే సర్కార్ వ్యాపారం చేస్తుందనే చెప్పాలి. ఇబ్బడిముబ్బడిగా పన్నులు పెంచుతూ దానిని ప్రజలకు అందకుండా చేస్తోంది. పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగితే సరుకు రవాణా భారం పెరిగి వివిధ రకాల వస్తువులపైనా ధరల మోత మోగుతుందన్న ఆలోచన చేయడం లేదు. పెట్రోల్ అన్నది సామాన్యుని వస్తువు. కార్లు, టూ వీలర్లు ఇప్పుడు సామాన్యుల కోసం మాత్రమే అని గుర్తించాలి. రవాణా కోసం వారు వీటిని ఉపయోగించక తప్పడం లేదు. మనదేశంలో సరైన ప్రజారవాణా లేకపోవడం వల్ల సామాన్యులు సైతం టూ వీలర్లను, కార్లను ఉపయోగిస్తున్నారు. ఇంధన ధరలు మండిపోతుండటంతో వినియోగ దారులపై భారాన్ని తగ్గించేం దుకు సుంకాన్ని తగ్గించాల్సి కేంద్రం,రాష్ట్రాలు దాని గురించి ఆలోచించడం లేదు. ఇప్పటికే ధరలమోత, పెరుగుతున్న ద్రవ్యోల్బణం మధ్య దేశంలో వంటగ్యాస్ భారం కూడా సామాన్యులపై పడింది. భారత్‌ను ఏళ్లుగా నిరుద్యోగ సమస్య వెంటాడుతోంది. ఎప్పుడూ లేనంతగా నిరుద్యోగం గరిష్ఠ స్థాయికి చేరుకుంది. తక్షణమే ఉద్యోగాల కల్పనకు పెద్దపీట వేయాల్సిన పరిస్థితులు నెలకొన్నా.. వాటిని విస్మరించారు. ఇందుకోసం మౌలిక సదుపాయాల కల్పన, తయారీ రంగం, రియల్ ఎస్టేట్ రంగాలకు కేంద్రం విరివిగా ప్రోత్సాహకాలు ఇవ్వాల్సి ఉంది. ఈ క్రమంలో ప్రభుత్వం తప్పులు సరిదిద్దుకుని ముందుకు సాగాలి. అందుకు బడ్జెట్ సమావేశాల్లో ప్రణాళిక సాగాలి. బడ్జెట్ ద్వారా ప్రజల కష్టాలకు చెక్ పడాలి. ఉన్న ఆదాయవనరులను పేదలకు ఉపయోగపడేలా, సామాన్యులకు ఊరడింపు కలిగేలా చర్చలు చేయాలి. బడ్జెట్ అన్నది ఏటా జరిగే ఓ తంతుగా మారరాదు. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో అర్థం చేసుకుని ముందుకు సాగాలి. ఎన్నికలు వస్తున్న తరుణంలో మోడీ ప్రభుత్వం మరోమారు ఫిబ్రవరి 1న బడ్జెట్‌ను ప్రవేశ పెట్టబోతున్నది. ప్రజలంతా నిస్సత్తువగా ఆశగా చూస్తున్న వేళ బడ్జెట్‌పై ఆశలు కలిగించాలి.

# నేతాజీకి ఘనంగా నివాళులు



న్యూఢిల్లీ,జనవరి23 నేతాజీ సుభాష్ చంద్రబోస్ జనవరి 23, 1897న జన్మించారు. 1897లో, భారతదేశంలో ఒడిషాలోని కటక్ అనే పట్టణంలో జన్మించాడు. అతని తండ్రి జానకినాథ్ సుభాష్ చంద్రబోస్ లాయరు. తల్లి పేరు ప్రభావతి దేవి. సుభాష్ చంద్రబోస్ విద్యాభ్యాసం కటక్ లోని రావెన్షా
కాలేజియేట్ స్కూల్ లోను, కలకత్తాలోని స్కాటిష్ చర్చి కాలేజిలోను, ఫిల్జ్ విలియమ్ కాలేజిలోను, ఆపై చైతన్య యూనివర్సిటీ ఉఐ యూనివర్సిటీలోను సాగింది.

1920 సంవత్సరంలో భారతీయ సివిల్ సర్వీసు పరీక్షలో నాలుగవ ర్యాంకు సాధించాడు. ఇంగ్లీష్ లో అత్యధిక మార్కులు వచ్చాయి. అయినా 1921 ఏప్రిల్ లో ఎంతో ప్రతిష్టాత్మకమైన ఇండియన్ సివిల్ సర్వీసు నుండి వైదొలగి భారత స్వాతంత్య్ర సంగ్రామంలో పాల్గొన్నాడు. భారత జాతీయ కాంగ్రెస్‌లో చేరి యువజన విభాగంలో ముఖ్యమైన పాత్ర పోషించాడు.ఏటా జనవరి 23న నేతాజీ జయంతిని పురస్కరించుకొని, కేంద్రం పరాక్రమ్ దివస్‌గా నిర్వహిస్తున్నది. బోస్ గొప్ప స్వాతంత్య్ర సమరయోధుడు. ఒక వైపు గాంధీజీ, నెహ్రూ మొదలైన నాయకులందరూ అహింసావాదం తోనే స్వరాజ్యం సాధించవచ్చు అని నమ్మి పోరాటం సాగిస్తుంటే, తాను మాత్రం సాయుధ పోరాటం ద్వారానే ఆంగ్లేయులను దేశం నుంచి తరిమి కొట్టవచ్చునని నమ్మి ఆచరణలో పెట్టిన మహనీయుడు. సుభాష్ చంద్రబోస్ మరణంపై పలువురు భిన్న అభిప్రాయాలను వ్యక్తం చెస్తున్నారు. గాంధితో సిద్ధాంత పరమైన అభిప్రాయ బెధాలు ఉండటం వలన భారత జాతీయ కాంగ్రెస్‌కు అధ్యక్షుడిగా రెండుసార్లు ఎన్నికైనా ఆ పదవికి రాజీనామా చేశాడు. గాంధీ అహింసావాదం మాత్రమే స్వాతంత్ర్య సాధనకు సరిపోదని, పోరుబాట కూడా ముఖ్యమని సుభాష్ చంద్రబోస్ భావన. స్వంతంగా ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ అనే రాజకీయ పార్టీని స్థాపించాడు. దాదాపు 11సార్లు ఆంగ్లేయులు బోస్‌ని జైలులో బంధించారు. 1939లో రండవ ప్రపంచ యుద్ధం మొదలైంది. ఆంగ్లేయులను దెబ్బ తీయటానికి ఇది ఒక సువర్ణవకాశంగా భావించాడు. యుద్ధం ప్రారంభం కాగానే అతను ఆంగ్లేయులపై పోరాడేందుకు కూటమి ఏర్పాటు చేసే ఉద్దేశంతో రష్యా, జర్మన్,జపాన్ దేశాలలో పర్యటించాడు. జపాన్ సహాయంతో భారత యుద్ధ ఖైదీలు, రబ్బరు తోట కూలీలు,ఔత్సాహికులతో భారత జాతీయ సైన్యాన్ని ఏర్పాటు చేశాడు.

జపాన్ ప్రభుత్వం అందించిన సైనిక, దౌత్య సహకారాలతో ఆజాద్ హింద్ ప్రభుత్వాన్ని సింగపూర్‌లో ఏర్పరచాడు. సుభాష్ చంద్రబోస్ రాజకీయ అభిప్రాయాలు, జర్మని మరియు జపాన్‌తో అతని మిత్రత్వంపై చరిత్రకారుల్లో భిన్న అభిప్రాయాలు ఉన్నాయి. కొందరు వీటిని విమర్శిస్తే, మరి కొందరు వాస్తవిక దృష్టితో చేసిన ప్రయత్నాలుగా సుభాష్ చంద్రబోస్‌ను అభిమానిస్తారు. అతని జీవితం లాగే మరణం కూడా వివాదాస్పదమైంది. 1945 ఆగస్ట్ 18లో తైవాన్‌లో జరిగిన విమాన ప్రమాదంలో సుభాష్ చంద్రబోస్ మరణించాడని ప్రకటించినప్పటికి, సుభాష్ చంద్రబోస్ ప్రమాదం నుంచి బయటపడి అజ్ఞాతంలోకి వెళ్ళాడని పలువురు నమ్ముతారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జ్ఞాపకార్థం..కార్యక్రమాలు చేపట్టారు. స్వాతంత్య్ర సమరయోధుడు నేతాజీ సుభాస్ చంద్రబోస్‌కు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ.. ఘనంగా నివాళులర్పించారు.

# రన్‌వేపై జారిపడిన మయన్మార్ సైనిక విమానం..

## ఎనిమిది మందికి గాయాలు



ఐజ్వాల్: మిజోరంలో మయన్మార్ ఆర్మీకి చెందిన ఓ విమానం ప్రమాదానికి గురైంది. మయన్మార్ నుంచి వచ్చిన సైనిక విమానం రన్‌వేపై దిగుతుండగా అదుపు తప్పి కొంత దూరంలో ఉన్న పొదల్లోకి దూసుకెళ్లింది.

మిజోరాంలోని లెంగ్‌పుయ్ విమానాశ్రయంలో మంగళవారం ఉదయం 11 గంటలకు చోటుచేసుకుంది.

ఈ ఘటనలో ఎనిమిది మంది మయన్మార్ సిబ్బంది గాయపడ్డారు. బాధితుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. ప్రమాదం జరిగిన సమయంలో విమానంలో 13 మంది ఉన్నట్లు తెలుస్తోంది. తమ దేశంలో జరుగుతున్న అతర్యుద్ధం కారణంగా సరిహద్దుల దాటి భారత్‌లోని మిజోరం రాష్ట్రంలోకి చొరబడిన మయన్మార్ సైనికులను స్వదేహానికి తీసుకెళ్లేందుకు ఈ విమానం వచ్చిన సమయంలో ప్రమాదం జరిగింది.

కాగా టేబుల్‌టాప్ రనేవేలు (పీఠభూమి లేదా ఎత్తైన కొండ పైభాగం ప్రాంతాల్లో నిర్మించిన రన్‌వే) సవాలుతో కూడుకొని ఉన్నాయి. ఇలాంటి రన్‌వేలో భారత్‌లో ఆరు మాత్రమే ఉన్నాయి. వీటి వల్ల విమానాలు ల్యాండింగ్ అవుతున్న సమయాల్లో రన్‌వే నుంచి జారిపోయే ప్రమాదం ఉంటుంది.

ఇక మయన్మార్‌లో తిరుగుబాటు గ్రూపులతో జరుగుతోన్న తీవ్ర ఘర్షణల నేపథ్యంలో ఆ దేశం నుంచి భారీగా సైనికులు భారత్‌లోకి చొరబడుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో గత వారం మొత్తం 276 మంది మయన్మార్ సైనికులు మిజోరాంలోకి ప్రవేశించారని, వీరిలో 184 మంది సైనికులను భారత్ సోమవారం వెనక్కి పంపినట్లు అస్సాం రైఫల్స్ సోమవారం పేర్కొంది.

స్వతంత్ర రాఖైన్ రాష్ట్ర కోసం పోరాటం చేస్తున్న మయన్మార్ తిరుగుబాటు బృందం 'అరాకన్ ఆర్మీ' సాయుధులు గతవారం దేశ సైనిక క్యాంప్‌పై దాడి చేసి ఆక్రమించుకున్నారు. దీంతో మయన్మార్ సైనికులు మిజోరాంలోని లాంగ్ట్ల జిల్లాలోని భారత్–మయన్మార్–బంగ్లాదేశ్ ట్రైజంక్షన్ వద్ద ఉన్న బందుక్‌బంగా గ్రామం ద్వారా దేశంలోకి ప్రవేశించి అస్సాం రైఫిల్స్ క్యాంప్‌లో లొంగిపోయారు. వీరి వద్ద ఆయుధాలు, మందుగుండు సామగ్రి కూడా ఉన్నాయి.మయన్మార్ సైనికులను పర్వాలోని అస్సాం రైఫిల్స్ శిబిరానికి తరలించారు. అనంతరం వారిని లుంగ్లీకి మకాం మార్చారు. ఐజ్వాల్ సమీపంలోని లెంగ్‌పుయ్ విమానాశ్రయం నుండి మయన్మార్‌లోని రఖైన్ రాష్ట్రంలోని సిట్వేకు మయన్మార్ వైమానిక దళానికి చెందిన విమానాల్లో సైనికులను స్వదేశానికి పంపే ప్రక్రియ ప్రారంభించినట్లు అస్సాం రైఫిల్స్ అధికారి ఒకరు తెలిపారు. మిగిలిన 92 మంది సైనికులను నేడు మయన్మార్ తరలిస్తామని చెప్పారు.

# ఉమ్మడి నల్లగొండలో రాజకీయ కాక

## వచ్చే పార్లమెంట్ ఎన్నికలే లక్ష్యం - అధికార, విపక్ష పార్టీల మధ్య విమర్శల యుద్ధం

హైదరాబాద్,జనవరి23: ఉమ్మడి జిల్లాలోని 12 అసెంబ్లీ స్థానాల్లో 11 సీట్లను కాంగ్రెస్ కైవసం చేసుకుంది. రెండు పార్లమెంట్ స్థానాలను తిరిగి నిలబెట్టుకునేందుకు కాంగ్రెస్ దూకుడు పెంచింది. కంచుకోటగా ఉన్న ఉమ్మడి జిల్లాలో అధికార కాంగ్రెస్ సంస్థాగతంగా బలంగా ఉంది. ప్రస్తుత పరిస్థితుల్లో టిక్కెట్ దక్కించుకుంటే గెలుపు ఖాయమనే అంచనాలో ఆశావాహులు ఉన్నారు. ఈ క్రమంలో పార్లమెంటు ఎన్నికలకు ముందే ఉమ్మడి నల్లగొండ జిల్లా రాజకీయాలు వేడెక్కుతున్నాయి. ఈ నేపథ్యంలో జిల్లా మంత్రులు, మాజీ మంత్రి మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. మంత్రులు కోమటిరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిలపై మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి విమర్శలు చేస్తున్నారు. దీనికి ప్రతిగా మంత్రి కోమటిరెడ్డి విమర్శల దాడి చేయడంతో ఉమ్మడి జిల్లాలో రాజకీయం వేడెక్కింది. శాసనసభ ఎన్నికల్లో విజయ దుందుభి మోగించిన కాంగ్రెస్.. పార్లమెంట్ ఎన్నికల్లోనూ స్వీప్ చేయాలని భావిస్తోంది. పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆ పార్టీలో చాలామంది ఆశావాహులు ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో పార్టీ అధిష్టానం పార్లమెంట్ ఎన్నికలపై తీవ్ర కసరత్తు చేస్తోంది. కాంగ్రెస్?లో రెండు స్థానాలకు ఇద్దరు మంత్రులు ఇన్ చార్జులుగా ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికలో దెబ్బతిన్న బీఆర్ఎస్.. పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటాలని వ్యూహాలు రచిస్తోంది. ఉమ్మడి జిల్లాలోని పన్నెండు స్థానాల్లో11 మంది కాంగ్రెస్ ఎమ్మెల్మేల్ గెలువడం, ఒక్క సూర్యాపేటలోనే మాజీ మంత్రి జగదీష్ రెడ్డి గెలుపొందారు. పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీని బలోపేతం చేసే దిశలో ప్రభుత్వంపై విమర్శల దాడిని పెంచారు. ఉమ్మడి జిల్లాలోని రెండు పార్లమెంటు స్థానాల్లో ఏదో ఒక స్థానంలో అయినా విజయం సాధించాలనే పట్టుదలతో బీఆర్ఎస్ ఉంది. నల్గొండ పార్లమెంటుకు మాజీ మంత్రి జగదీశ్‌డ్డి ఇన్చార్జిగా వ్యవహరించే అవకాశం ఉంది. మరోవైపు ఇప్పటి వరకు నల్గొండ స్థానంలో బీఆర్ఎస్?కు విజయం దక్కలేదు. దీంతో తాజాగా హైదరాబాద్‌లో జరిగిన పార్లమెంటు నియోజకవర్గ సన్నాహక సమావేశంలో ముఖ్యకార్యకర్తలు, నాయకులకు పార్టీ అధిష్టానం.. ఎన్నికలపై పకడ్బందీ కార్యాచరణతో ముందుకెళ్లాలని, గెలుపే లక్ష్యంగా ప్రజల్లోకి మరింత ఉధృతంగా వెళ్లాలని సూచించింది. ఈ నేపథ్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అధికార కాంగ్రెస్ ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. మరో రెండు నెలల్లో పార్లమెంటు ఎన్నికలు జరగనున్న దృష్ట్యా విమర్శలు, ప్రతి విమర్శలు తారాస్థాయి చేరుకున్నాయి. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలోనూ అప్పట్లో మంత్రిగా పని చేసిన జగదీశ్ రెడ్డిపై నల్గొండ, భువనగిరి ఎంపీలుగా ఉన్న ఉత్తమ్, కోమటిరెడ్డిలు తీవ్రంగా విమర్శించేవారు. గతంలోనూ పలుమార్లు జడ్పీ సమావేశంలో మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. రెండేళ్ల క్రితం వానాకాలం పంటల సాగు సమీక్ష సమావేశంలోనూ ఉత్తమ్, జగదీశ్ రెడ్డిమధ్య మాటల యుద్ధం నడిచింది. ఇటీవల ఎన్నికల ప్రచారం పలు సందర్భాల్లో తమకు ఉమ్మడి జిల్లాలో జగదీశ్ రెడ్డియే ప్రధాన రాజకీయ ప్రత్యర్థి అని మంత్రి కోమటిరెడ్డి ప్రకటించారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత విమర్శల పరంపర ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారుతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో జరిగిన విద్యుత్తు కొనుగోళ్లలో భారీ అవినీతి జరిగిందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి విమర్శిస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్టాన్ని అప్పుల కుప్పగా మార్చిందని చెబుతున్నారు. మాజీమంత్రి జగదీష్ రెడ్డికి వేల కోట్ల రూపాయల ఆస్తులు ఎక్కడ నుంచి వచ్చాయో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కేసీఆర్ కుటుంబం తర్వాత అరెస్టు అయ్యే రెండో వ్యక్తి జగదీశ్ రెడ్డి అని కోమటిరెడ్డి ÷ర్ అయ్యారు. తాము అనుకుంటే నెల రోజుల్లోనే బీఆర్ఎస్?ను 39 ముక్కలు చేస్తాం. కానీ మాకు అలాంటి సంస్కృతి లేదంటూ విమర్శల దాడిని పెంచారు. మాజీ మంత్రి కేటీఆర్, జగదీష్ రెడ్డిలు ఆహంకారం తగ్గించుకుంటే మంచిదని కోమటిరెడ్డి హితవు పలికారు. బీఆర్ఎస్?ను ముక్కలు చేయడం కోమటిరెడ్డి తాతతరం కూడా కాదని, వాళ్ల పాత బాస్ వైఎస్..ప్రస్తుత బాస్ చంద్రబాబు ఇద్దరు కలిసి కూడా బీఆర్ఎస్?ను ఏం చేయలేకపోయారని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి ప్రతి విమర్శ చేశారు. కోమటి రెడ్డి ఎప్పుడు ఏం మాట్లాడుతారో ఎవరికీ తెలియదని జగదీశ్ రెడ్డి విమర్శించారు. దీంతో అధికార ప్రతిపక్ష పార్టీల నేతల మధ్య కొనసాగుతున్న మాటల యుద్ధం ఉమ్మడి నల్లగొండ జిల్లా రాజకీయాలను వేడెక్కిస్తున్నాయి.

# జననీ జన్మభూమిశ్చ..!

(ఆధ్యాత్మికం )

అయోధ్య,జనవరి23: అయోధ్య శ్రీరామచంద్రుడు తన ప్రతాపంతో లంకాధీశుని సంహరించాడు. భువిలోని ప్రజలూ, దివిలోని దేవతలూ కూడా సంతోషించారు, సంబరాలు చేసుకున్నారు. రావణాసురుడి లంక వైభవానికి లక్ష్మణాదులు సంభ్రమాశ్చర్యాలకు లోనయ్యారు. అప్పుడే లంకాధిపతిగా అభిషిక్తుడైన విభీషణుడు– లంకలో కొన్నాళ్లు విశ్రాంతి తీసుకుని వెళ్లమని శ్రీరాముణ్ణి అభ్యర్థించాడు. లక్ష్మణ, సుగ్రీవులు సహా అందరికీ అది ఆమోదయోగ్యం, ఆనందదాయకంగా తోచింది. కానీ జానకీనాథుడు ఆ విన్నపాల్ని సున్నితంగా తిరస్కరిస్తూ 'లక్ష్మణా! లంక ఎంత సువర్ణ మయమైనా, నాకు మనస్కరించటం లేదు' అన్నాడు. అంతేకాదు 'జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసీ.. కన్నతల్లి, జన్మభూమి స్వర్గం కన్నా ఉన్నతమైనవి' అని స్పష్టం చేశాడు. ఆ జగదేకపతి శ్రీరాముడి జన్మభూమి మరేదో కాదు.. అయోధ్య అనే సుందర సుసంపన్న ప్రదేశం. నాటి త్రేతాయుగం నుంచి నేటి కలియుగం వరకు ఆ అయోధ్య అశేష జనవాహినికి పుణ్యస్థలం.తాను అవతరించినందుకే కాదు, అసమాన శౌర్య ప్రతాపాలకు, ఆధ్యాత్మిక అనుభూతులకు ఆలవాలమైనందుకే రామయ్యకు ఆ ప్రాంతమంటే అంత ప్రీతి. రఘురాముడికి ప్రాణప్రదమైన అయోధ్యలో, ఆ దాశరథి పేరిట నిర్మించిన మందిరంలో, ఆ దివ్య మూర్తికి నిన్నటి రోజు ప్రాణప్రతిష్ఠ జరిగినందుకు అశేష రామభక్తులకు మహా ఆనందదాయకం.

# అహంకారం వల్లే భారాస నేతలు ప్రజలకు దూరం

- రఘునందన్‌రావు



హైదరాబాద్: తెలంగాణ అమరవీరులకు భారాస నేతలు కేటీఆర్, హరీశ్‌రావులు క్షమాపణలు చెప్పాలని భాజపా నేత, మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు డిమాండ్ చేశారు. కష్టపడేవారికి భారాసలో ఏనాడూ గుర్తింపులేదన్నారు.లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారికి సీట్లు ఇస్తామని కేటీఆర్, హరీశ్‌రావు అమరవీరుల స్తూపం వద్ద ప్రమాణం చేయాలని డిమాండ్ చేశారు. శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మ పేరును ప్రచారానికి ఉయోగించుకుని ఉద్యమకారులకు అన్యాయం చేశారని ఆరోపించారు."రాష్ట్రం ఏర్పడిన తర్వాత కీలక పదవుల్లో ఉంటూ రూ. వందల కోట్లు సంపాదించిన అధికారులకు రాజకీయ పదవులు కట్టబెట్టారు. సీట్లు అమ్ముకోవడం.. డబ్బు దండుకోవడమనే ఆలోచనతో భారాస పనిచేస్తోంది. కాంగ్రెస్, భాజపా సిద్ధాంతపరంగా విభిన్నమైన పార్టీలు. రెండు ఒకటేనని భారాస దుష్ప్రచారం చేస్తోంది. ఇతర పార్టీలతో మా పొత్తులు పెట్టుకోదు. అహంకారం వల్లే భారాస నేతలు ప్రజలకు దూరమయ్యారు" అని రఘునందన్‌రావు అన్నారు.

## అధికారం కోల్పోయాక అమరులపై ప్రేమ

హైదరాబాద్,జనవరి23 అధికారం కోల్పోయాక కార్యకర్తలు గుర్తొచ్చారా అంటూ బీఆర్ఎస్‌ను బీజేపీ నేత రఘునందనరావు ఎద్దేవా చేశారు. త్యాగం చేసిన కుటుంబాలకు సీట్ల అవకాశం ఇస్తామని చెప్పే దమ్ము, ధైర్యం బీఆర్ఎస్‌కు ఉందా అని నిలదీశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. ఉద్యమకారులకు సీట్లు ఇస్తామంటోన్న కేటీఆర్.. మాటను నిలబెట్టుకోవాలన్నారు. శంకరమ్మ విషయంలో తమరు ఇచ్చిన మాట గుర్తు లేదా అని ప్రశ్నించారు.

అమరవీరుల స్తూపం వద్ద ముక్కు నేలకు రాసి అసలైన ఉద్యమకారులకు అవకాశం ఇస్తామని ప్రమాణం చేయాలన్నారు. మల్లన్న సాగర్, పోచమ్మసాగర్‌తో బీఆర్ఎస్ వందల కోట్లు దోచుకున్నారని ఆయన ఆరోపించారు. పొత్తు కుదరదని మోదీ చెప్పిన రోజే.. బీజేపీ, బీఆర్ఎస్ మధ్య తెగదెంపులు అయ్యాయన్నారు. తెలంగాణా సమాజం అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని బొంద పెట్టారన్నారు. ఎంఐఎంతో నిన్నటి వరకు పొత్తు పెట్టుకుంది బీఆర్ఎస్ అని.. అదే ఎంఐఎంతో ఇప్పుడు కాంగ్రెస్ దోస్తీ చేస్తుందన్నారు. అప్పనంగా ఏపీ బీఆర్ఎస్ అధ్యక్షుడికి భూములు అప్పగించి అధ్యక్షుడిని చేశారన్నారు. కవితకు సీటు ఇస్తారా?.. ఇవ్వరా? అసలు కవిత బీఆర్ఎస్‌లో ఉందా లేదా? అని ప్రశ్నించారు. మొదట శంకరమ్మ, ఎర్రోళ్ల శ్రీనివాస్ లాంటి వాళ్లకు సీట్లు ఇవ్వాలని రఘునందనరావు హితవుపలికారు.